ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 15TH JANUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 286 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 15 జనవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 286 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తుర్రుమన్న చలి

-రాష్ట్రంలో ప్రజలకు ఉపశమనం
-సాధారణ స్థితికి వాతావరణం
-2 రోజులుగా పెరిగిన ఉష్ణోగ్రతలు





# చలాన్ పడగానే డబ్బు కట్

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర ప్రణాళిక అవసరమని సిఎం రేవంత్ రెడ తెలిపారు. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ పక్కా నివేదిక రూపొందించి అమలు చే యాలని, ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. యూసుఫ్గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరిమానాల వసూలుకు నంబర్ ప్లేట్లతో బ్యాంకు ఖాతాలు లింక్ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర ప్రణాళిక అరైవ్, అలైవ్ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.





ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు దేశ వ్యాప్తంగా అనేక కుటుంబాలను చిన్నాభిన్నం చేయడంతో పాటు జిడిపిలో మూడు శాతం నష్టాన్ని చేకూరుస్తుందని తెలిపారు. రాష్ట్రం వరకు వస్తే వీటిని కచ్చితంగా నివారించాల్సిందేనని, ఈ విషయంలో పోలీసు, రవాణా శాఖలు భాగస్వామ్యం అయితే సరిపోదని, ప్రజలు తమ చలాన్ పడగానే డబ్బు కట్ వంతు సహాయం అందించాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ చేబట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ఎంతో మంచిదని ఆయన కొనియా డారు. దేశంలో ప్రతీ నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందని సిఎం తెలిపారు. విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్పై అవగాహన కలిగించాలని, తద్వారా విద్యార్థులు భవిష్యత్తులో తప్పిదాలకు దూరంగా వుండే

## సంక్రాంతి సంబురం

-సంక్రాంతికి ఏపీ బాట పడుతున్న వైనం
-కోడి పందేలు చూసేందుకు క్యూ
-జనసంద్రంగా మారిన ఆంధ్రా పట్టణాలు
-వారం ముందే లాడ్జీల్లో బుకింగ్
-పెరిగిన హెూం స్టే కల్చర్.. ధరలు రెట్టింపు



## శబరిమలలో మకర జ్యోతి దర్శనం

శబరిమల(కేరళ), జనవరి 14: శబరిమలలో బుధవారం సాయంత్రం మకర జ్యోతి దర్శనమిచ్చింది. మకర జ్యోతిని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలిరాగా.. అయ్యప్ప నామస్మరణతో శబరిగిరులు మార్మోగాయి. అయ్యప్ప స్వామి సంక్రాంతి పండుగ రోజున శబరిమలలోని పంచగిరులపై మకర జ్యోతి రూపంలో దర్శనమిస్తారని భక్తుల విశ్వాసం. అయితే, ఈసారి బుధవారం మధ్యాహ్నం 3.13 గంటల నుంచి మకర సంక్రాంతి కాలం ప్రారంభమైంది.



## త్వరలో 10 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల



తెలంగాణ రాష్ట్రంలో వైద్యారోగ్యశాఖను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే వైద్యారోగ్యశాఖలో 10 వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఈ నియామకాల ప్రక్రియకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆమోదం తెలిపినట్లు ఆయన స్పష్టం చేశారు.

**10 వేల పోస్టుల నియామకానికి సీఎం నుంచి గ్రీన్ సిగ్నల్**

ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరతను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టనున్నారు. వైద్యులు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, సాంకేతిక సిబ్బంది వంటి వివిధ విభాగాల్లో పోస్టులు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ ఉద్యోగ భర్తీ ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు మరింత మెరుగవుతాయని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సౌకర్యాలు విస్తరించనున్నాయని ప్రభుత్వం భావిస్తోంది. త్వరలోనే అర్హతలు, దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడించనున్నారు.

## సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్



## 38 మునిసిపాలిటీలు బీసీలకే..



## ఐదేళ్ల పాపపై అఘాయిత్యానికి పాల్పడ్డ మాజీ సర్పంచ్



## బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ప్రాణం తీసిన చైనా మాంజా

సంగారెడ్డి జిల్లా ఫసల్వాది ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బైక్‌పై ప్రయాణిస్తున్న 22 ఏళ్ల యువకుడు అద్వైత్ చైనా మాంజాకు చిక్కి ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంలో ఆ యువకుడి గొంతు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాల్లోకి వెళితేబీహార్ రాష్ట్రానికి చెందిన అద్వైత్ ఇటీవల సంగారెడ్డిలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. చైనా మాంజా వినియోగం ఎంత ప్రమాదకరమో మరోసారి ఈ ఘటన స్పష్టంగా చూపింది. ఘటన జరిగిన సమయం స్పష్టంగా తెలియకపోయినప్పటికీ, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది.



# చలాన్ పడగానే డబ్బు కట్

వీలుంటుందని సిఎం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ ంద సంస్థల ప్రతినిధులతో కలిసి పోలీసులు నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం మెరుగైన ఫలితాలను ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కఠిన చట్టాలను అమలు చేయాలని సిఎం కోరారు. రోడ్డు ప్రమాదాల అంశాన్ని తమ సర్కారు తీవ్రమైన సమస్యగా భావిస్తోం దని సిఎం తెలిపారు. యుద్ధంలో సైనికుల మరణాల కంటే రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్న వారి సంఖ్య ఎక్కువగా వుంటోందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ చలాన్ల విషయంలో ఇకముందు ఎలాంటి రాయితీలు, తగ్గింపులు వుండబోవని సిఎం తేల్చిచెప్పారు. చలాన్ల విషయంలో కఠినంగా ఉండాలని, ట్రాఫిక్ చలాన్ల వసూలుకు వాహ నాల నంబర్ ప్లేట్లను వాహనదారుల బ్యాంకు ఖాతాలకు అనుసంధానం చేయాలని, వాహనంపై చలాన్ పడిన వెంటనే బ్యాంక్ ఖాతా నుంచి డబ్బులు కట్ అయ్యేలా చూడాలి, ఎప్పటి చలాన్ల వసూలు అప్పుడే వసూలయ్యే వీలుం టుందని సిఎం తెలిపారు. ట్రాఫిక్ వ్యవస్థ ఆరో వేలుగా తయారయ్యిందని, ఈ విధానం మారాలని ఆయన తెలిపారు.

ట్రాఫిక్ చలాన్ల వసూలుకు సాంకేతికను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. సిగ్నలింగ్, ట్రాఫిక్ వ్యవస్థపై అవగాహన కలిగించి, ట్రాఫిక్ పోలీసు విభాగాన్ని ప్రక్షాళన చే యాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నియంత్రణను మొదటి ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని, ఇందుకు వెంటనే కసరత్తులు చేయాలని ఆయన ఆదేశించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేయాలని సిఎం ఆదేశించారు. అనేక అంశాలలో రాష్ట్ర పోలీసు శాఖ దేశానికి రోల్మాడల్గా వుందని సిఎం కొనియాడారు. మారిన పరిస్థితుల్లో పిజికల్ క్రైంతో పాటు సైబర్ నేరాలు పెరిగాయని, అయితే సైబర్ నేరాల నివారణలో తెలంగాణ టాప్ లో వుందని. డ్రగ్స్ కట్టడిలో హైదరాబాద్ దేశంలోనే మొదటి స్థానంలో వుందని సిఎం తెలిపారు. రాష్ట్రం లో సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందు కు ఈగల్ విభాగాన్ని ఏర్పాటు చేయగా ఈ రెండు విభాగాలు నేరగాళ్లను వెంటాడి మరీ ప ట్టుకుంటున్నాయని ఆయన తెలిపారు. దేశ వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగితే రాష్ట్రంలో తగ్గడం సై బర్ సెక్యూరిటీ బ్యూరో ఘనతగా సిఎం అభినందించారు. డ్రగ్స్ కట్టడిలో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలవడంలో ఈగల్ పోలీసుల కృషి వుం దని సిఎం తెలిపారు. డ్రగ్స్ కట్టడికి ఈగల్ పోలీసులు దేశ వ్యాప్తంగా స్మగర్ల నెట్ వర్క్ చేస్తున్న దాడులు ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పోలీసు శాఖకు మంచి పేరు తెచ్చి పెట్టిందని ఆయన తెలిపారు. అయితే సైబర్ క్రైం, డ్రగ్స్ కేసుల కంటే రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన అంశంగా మారిందని రేవంత్ రెడ్డి తెలిపారు.

చెరువుల పునరుద్ధరణకు హైడ్రా ఏర్పాటు జంట నగరాలు, శివార్లలో చెరువులు, కుంటల పునరుద్ధరణకు హైడ్రాను ఏర్పాటు చేశామని, ఈ విభాగం ఏర్పాటయ్యాక అనేక చెరువులకు జలకళ వచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆక్రమణలో వున్న అనేక చెరువులను హైడ్రా కాపాడి వాటిలో నీరు వుండేలా చేసిందని, దీనివల్ల ఆయా ప్రాంతాలలో భూగర్భ జలాలు పెరిగాయని ఆయన తెలిపారు. హైడ్రాకు అనేకచోట్ల ప్రజలు స్వచ్ఛందంగా బ్రహ్మరథం పడుతున్నారని ఆయన తెలి పారు. హైడ్రా వల్ల అనేక చెరువులు, కుంటలకు మళ్ళీ ప్రాణం వచ్చిందని సిఎం తెలిపారు. అంతకు ముందు అరైవ్ అలైవ్కు సంబంధించిన వాల్ పోస్టర్ను సిఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఇదే సమయంలో థీం సాంగ్ను కూడా ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వి ఆనంగ్, డిజిపి శివధర్ రెడ్డి, సిటీ కొత్వాల్ సజ్జన్నార్, సీనియర్ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా పాల్గొన్నారు. వీరితో పాటు స్టేడియంలో భారీ సంఖ్యలో విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని హోరెత్తించారు.

# ఐదేళ్ల పాపపై అఘాయిత్యానికి పాల్పడ్డ మాజీ సర్పంచ్

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని పెంచలపాడు గ్రామంలో కలకలం రేగింది. ఐదేళ్ల చిన్నారిపై గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎల్లయ్య అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో గ్రామమంతా ఆగ్రహావేశాలకు లోనైంది. ఘటన విషయం వెలుగులోకి రాగానే గ్రామస్థులు నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన బాధితురాలి కుటుంబసభ్యులు, గ్రామ ప్రజలు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. చిన్నారికి న్యాయం జరగాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు.

# సన్నరకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకునితెలంగాణ ( ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు శుభవార్త అందించారు. రాష్ట్రంలోని సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ను ప్రభుత్వం చెల్లించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఈ బోనస్ కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.500 కోట్ల నిధులను విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. కేంద్రం నుంచి ఆటంకాలు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, తెలిపారు.

మంగళవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో రూ.66.33 కోట్లతో నిర్మించిన 'మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని' మంత్రి ప్రారంభించారు. ఎన్నెస్పీ కాల్వ వద్ద మోటార్ను స్విచ్ ఆన్ చేసి సాగునీటిని విడుదల చేసిన అనంతరం.. మంచుకొండ గ్రామంలో కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ..
ప్రస్తుతం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్పామ్ సాగులో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందని, రాబోయే మూడేళ్లలో తెలంగాణ ను దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం మన దేశం ఏటా రూ. లక్ష కోట్లు వెచ్చించి విదేశాల నుంచి వంటనూనెలను దిగుమతి చేసుకుంటోందని, భవిష్యత్తులో ఆ సంపద అంతా మన రాష్ట్ర రైతులకు దక్కాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. దేశ అవసరాలకు సరిపడా నూనెను సరఫరా చేసే స్థాయికి తెలంగాణ ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు.

# 38 మునిసిపాలిటీలు బీసీలకే..

**మూడు మునిసిపల్ కార్పొరేషన్లు కూడా..**
**డెడికేటెడ్ కమిషన్ సిఫారసులతో 34% కోటా ఖరారు**
**జనాభా దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు..**
**అన్ని క్యాటగిరీల్లోనూ మహిళలకు 50శాతం సీట్లు**
**జీవో జారీ చేసిన మునిసిపల్ పరిపాలన శాఖ**

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో త్వరలో జరగనున్న పురపాలక ఎన్నికల కోసం రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వార్డులతోపాటు చైర్పర్సన్లు, మేయర్ పదవులకు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా కేటగిరీల వారీగా రిజర్వేషన్లను నిర్ణయించింది. బీసీలకు 38 చైర్పర్సన్, 3 మేయర్ పదవులను (34 శాతం) స్థానాలు బీసీలకు కేటాయించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి టీకే శ్రీదేవి ఉత్తర్వులు (జీవో నంబర్ 14) జారీ చేశారు. 2011 నాటి జనాభా లెక్కల ఆధారంగా, డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులకు అగునుణంగా బీసీ రిజర్వేషన్లను, జనాభా దామాషా ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను నోటిపై చేసినట్టు ఉత్తర్వులలో వెల్లడించారు. అన్ని కేటగిరీల్లోనూ మహిళలకు 50శాతం సీట్లను రిజర్వు చేసినట్టు వివరించారు. తెలంగాణ మున్సిపల్ చట్టం–2019లోని సెక్షన్ 7, 28, 29 ప్రకారం రిజర్వేషన్లను అమలు చేస్తున్నట్టు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం, అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ జీవోను ఆధారంగా తీసుకోవాలని కోరారు. రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో త్వరలోనే మున్సిపల్ ఎన్నికల నగారా మోగనుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

జీహెచ్ఎంసీలో 122 వార్డులు బీసీలకు..

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలోనూ వివిధ కేటగిరీల వారీగా రిజర్వేషన్లను జీవోలో వెల్లడించారు. స్థానికంగా ఉన్న జనాభా ఆధారంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీల వారీగా వార్డుల రిజర్వేషన్లలో హెచ్చుతగ్గులు ఉన్నాయి. బీసీలకు అత్యధికంగా మహబూబ్నగర్ కార్పొరేషన్లో 60 వార్డులకుగాను 26 వార్డులు (43శాతం), నిజామాబాద్ కార్పొరేషన్లో 60 వార్డులకుగాను 24 (40శాతం) దక్కాయి. అత్యల్పంగా కొత్తగూడెం కార్పొరేషన్లో 60 వార్డులకుగాను 7 వార్డులు (11శాతం), రామగుండం కార్పొరేషన్లో 60 వార్డులకుగాను 16 వార్డులు (26శాతం) దక్కాయి. కొత్తగూడెంలో ఎస్టీ జనాభా, రామగుండంలో ఎస్సీ జనాభా అధికంగా ఉండటంతో.. ఆయా కేటగిరీలకు ఎక్కువ వార్డులు రిజర్వు అయ్యాయి. బీసీలకు తగ్గాయి. ఎస్సీ, ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న చోట బీసీలకు వార్డులు పెరిగాయి. ఇక గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లోని మొత్తం 300 వార్డులకుగాను 122 వార్డులు (40శాతం) బీసీలకు కేటాయించారు. ఎస్టీలకు 5, ఎస్సీలకు 23, మహిళలకు 76 రిజర్వు చేయగా.. 74 వార్డులు అన్ రిజర్వుడ్గా ఉన్నాయి.

# తెలంగాణ విద్యుత్ సంస్థల అప్పులు.. రూ.1,02,328 కోట్లు

**కరెంట్ కొనుగోళ్లకు రూ.53,101 కోట్ల రుణాలు తీసుకున్న డిస్కమ్లు**
**థర్మల్ ప్లాంట్ల నిర్మాణాలకు రూ.31,478 కోట్ల అప్పులు చేసిన జెన్కో**


**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**
తెలంగాణ విద్యుత్ సంస్థల అప్పులు అక్షరాలా రూ.1,02,328 కోట్లకు చేరాయి. ఈ అప్పుల్లో రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) నుంచి రూ.45,373 కోట్లు తీసుకోగా... పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎ?అబశ్రీశ్రీఫసీ) నుంచి రూ.43,802 కోట్లు తీసుకున్నారు. ఇక బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు రూ.13,153 కోట్లు. దక్షిణ డిస్కమ్(టీజీఎస్పీడీసీఎల్–హైదరాబాద్), ఉత్తర డిస్కమ్ (టీజీఎన్పీడీసీఎల్–వరంగల్)లు విద్యుత్ కొనుగోళ్ల కోసం రూ.53,101 కోట్ల రుణం తీసుకోగా.. ప్రాజెక్టుల నిర్మాణాల కోసం తెలంగాణ జెన్కో 9.3 శాతం నుంచి 11.5 శాతం వార్షిక వడ్డీకి రూ.13,582.99 కోట్ల పీఎ?అబశ్రీశ్రీఫసీ టర్మ్లోన్, 9.3–11.15 శాతం వార్షిక వడ్డీతో ఆర్ఈసీ నుంచి రూ.17,010.95 కోట్ల రుణం తీసుకుంది. బ్యాంకుల నుంచి రూ.930.58 కోట్లు తీసుకుంది. డిస్కమ్లు తీసుకున్న రుణాల చెల్లింపు ప్రక్రియ 2034–35 ఆర్థిక సంవత్సరంలో పూర్తికానుంది. కాగా తెలంగాణ ట్రాన్స్కోకు రూ.7,840 కోట్ల అప్పులు ఉన్నాయి.
అప్పులు, నష్టాలకు కేరాఫ్ డిస్కమ్లు
తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రెండు డిస్కమ్ల నష్టాలు రూ.12,186 కోట్లు. ఇందులో ఎస్పీడీసీఎల్ వాటా రూ.8,641 కోట్లు కాగా... ఎన్పీడీసీఎల్ వాటా రూ.3,545 కోట్లు. ఆదాయానికి, అవసరాలకు మధ్య అంతరం భారీగా ఉండటంతో డిస్కమ్లు 2014–15 నుంచి ఏ ఏడాదీ లాభాలు చూడలేదు. 2014–15 నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరం నాటికి ఒక్క దక్షిణ డిస్కమ్ నష్టాలే ఏకంగా రూ.41,105 కోట్లకు చేరగా.. ఉత్తర డిస్కమ్ నష్టాలు రూ.17,984 కోట్లకు చేరాయి. కరెంట్ కొనుగోళ్లు చేస్తున్నప్పటికీ చెల్లింపులు చేయలేని పరిస్థితి. డిస్కమ్లు కేంద్ర విద్యుదుత్పత్తి సంస్థలకు (ఎన్టీపీసీ, ఎన్సీ, ఎన్పీసీ, సెకీ) రూ.2,512 కోట్ల చెల్లింపులు చేయాల్సి ఉండగా.. తెలంగాణ జెన్కోకు రూ.11,279 కోట్లు కట్టాల్సి ఉంది. ఏపీ జెన్కోకు (ప్రస్తుతం బకాయిల వివాదం ఉంది) రూ.3441 కోట్లు, సింగరేణికి రూ.12,310 కోట్లు, తెలంగాణ ట్రాన్స్కోకు రూ.1,366 కోట్లు కలుపుకొని రూ.28,396 కోట్ల బిల్లులు కట్టాలి. ఛత్తీస్గఢ్కు రూ.1,340 కోట్లు కట్టాల్సి ఉంది. సంప్రదాయేతర ఇంధన వనరులు అందిస్తున్న సంస్థలకు రూ.453 కోట్లు, సెమ్కార్ప్కు రూ.149 కోట్ల బిల్లులు కట్టాలి. విద్యుత్ కొనుగోళ్లకే డిస్కమ్లు రూ.32,850 కోట్లు కట్టాలి. సింగరేణికి తెలంగాణ జెన్కో రూ.16,465 కోట్లు కట్టాలి.

కరెంట్ మిక్స్ అయితేనే..

కేంద్ర విద్యుదుత్పత్తి సంస్థల నుంచి సగటు కొనుగోలు ధర యూనిట్కు రూ.5.86 అవుతుండగా.. తెలంగాణ జెన్కో నుంచి కొనుగోలు చేసే కరెంట్ యూనిట్కు రూ.5.46 పడుతుంది. బహిరంగ విపణిలో (ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్) రూ.3.90 పడుతోంది. స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుల(ఐపీపీ) నుంచి యూనిట్కు రూ.4.63, సంప్రదాయేతర ఇంధన వనరుల నుంచి కొనుగోలు చేసే కరెంట్ యూనిట్కు రూ.4.50 పడుతుంది. ఇక.. సోలార్ యూనిట్ ధర రూ.3 లోపే ఉంటుంది. కాబట్టి, సోలార్, థర్మల్ను మిక్స్ చేసుకుంటేనే ధర గిట్టుబాటు కానుంది.

సర్కారీ బకాయిలు రూ.46,424 కోట్లు

2025 సెప్టెంబరు 1 నాటికీ తీసిన లెక్కల ప్రకారం వివిధ ప్రభుత్వ శాఖల కనెక్షన్ల నుంచి డిస్కమ్లకు రావాల్సిన బకాయిలు రూ.46,424 కోట్లుగా ఉన్నాయి. ఇందులో ఒక్క కాళేశ్వరం ఎత్తిపోతల పథకం వాటాయే రూ.8645.77 కోట్లు కాగా.. ఇతర పథకాల వాటా రూ.14,722.37 కోట్లు. మిషన్ భగీరథ వాటా రూ.6,108.06 కోట్లు కాగా, హైదరాబాద్ వాటర్బోర్డు బాకీ రూ.7,259.53 కోట్లుగా ఉంది. ఇంధన శాఖ సైతం రూ.51.39 కోట్ల మేర డిస్కమ్లకు బాకీ ఉంది. ఇతర శాఖల బకాయిలు కూడా గుట్టలుగా పేరుకున్నాయి. ప్రభుత్వ శాఖలు డిస్కమ్లకు బిల్లులు కడితే.. డిస్కమ్లు జెన్కోలకు చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. జెన్కోలకు డిస్కమ్ల నుంచి డబ్బులు వస్తే... జెన్కో సింగరేణికి బకాయిలు చెల్లించగలుగుతుంది!!



# తుఴ్రుమన్న చలి

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**
సంక్రాంతికి చంకలు లేపలేనంతగా చలి ఉంటుందంటారు. అంతగా వణికించాల్సిన చలి శివరాత్రికి ముందే తుఴ్రుమంది. మొన్నటిదాకా.. ఇంట్లో ఉంటే దుప్పట్లో, బయటకొస్తే చలిమంటలు కాచుకునేంతగా వణికించిన చలి ఇప్పుడు లేదు. కొన్నాళ్లుగా తీవ్ర చలిగాలులతో ఇబ్బందిపడ్డ ప్రజలకు మారిన వాతావరణ పరిస్థితులు ఉపశమనం కలిగిస్తున్నాయి. ఉదయం, సాయంత్రం చలిగాలుల తీవ్రత ఎక్కువగా ఉండటంతో గడిచిన నెల రోజులుగా హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చాలా మంది చలికి భయపడి ఇళ్లకే పరిమితమయ్యారు. ఇళ్లల్లో కూడా చలి తీవ్రత బయటికంటే ఎక్కువగా ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎముకలు కొరికే చలి, తీవ్రమైన చలిగాలులతో వృద్ధులు, చిన్నపిల్లలు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. అయితే సంక్రాంతి పండగకు రెండు రోజుల ముందు నుంచి వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరిగాయి. కొన్నాళ్లుగా ఫ్యాన్లు, ఏసీల జోలికి వెళ్లని ప్రజలు పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో తిరిగి వాటి వాడకం మొదలు పెట్టారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో ఫ్యాన్ లేనిదే ఇంట్లో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. కాగా రాష్ట్రంలో చలిగాలుల తీవ్రత తగ్గి, ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. వాతావరణ శాఖ వివరాల ప్రకారం రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 నుంచి 5 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరిగాయి. గత కొన్ని రోజులుగా తీవ్ర చలిగాలు ఉండగా మూడు రోజుల నుంచి శీతలగాలుల పరిస్థితి తగ్గింది. వచ్చే వారం రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణ స్థితిలో ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

రానున్న 3-4 రోజుల్లో హైదరాబాద్లో ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉండే అవకాశం ఉంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరాల ప్రకారం రాష్ట్రంలో పూర్తిగా పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది. రానున్న వారం, పది రోజులు ఇదే వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. వారం రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో బుధ, గురువారాల్లో వాతావరణ పరిస్థితుల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందన్నారు. కాగా గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న కోల్డ్వేవ్ 2.0 ముగిసిందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. పగటి ఉష్ణోగ్రతలు తక్కువ స్థాయిలోనే ఉంటాయని (25–26 డిగ్రీలు), రాత్రి ఉష్ణోగ్రతలు కొంచెం పెరుగుతాయన్నారు. సంక్రాంతి సమయంలో పగటి ఉష్ణోగ్రతలు 29–31 డిగ్రీ వరకు పెరుగుతాయని వెల్లడించారు. మొత్తంగా సీజనల్ చలి కొనసాగుతుందని వివరించారు. మరో వారం, పది రోజులపాటు గణనీయమైన చలి గాలులు వీచే అవకాశం లేదన్నారు. సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో ముఖ్యంగా బీదర్ సరిహద్దు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ వెల్లడించారు.

# సంక్రాంతి సంబురం

**హైదరాబాద్, జనవరి 14 (అక్షరం న్యూస్):**
కొత్త ధాన్యాలతో, కోడి పందేలతో ఊళ్లలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతాయి. సంక్రాంతి అంటే పండగ మాత్రమే కాదు.. అదో భావోద్వేగం. తెలుగు లోగిళ్లలో రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, డూడూ బసవన్నలతో సందడే సందడి. సంక్రాంతి 'పండగ' చేసుకునేందుకు తెలంగాణ వాసులూ ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పుడు పండగ రూటు మారిపోయింది. విదేశాల్లో ఉండే తెలంగాణ వారు కూడా పండక్కి ఆంధ్రా బాట పడుతున్నారు. అమెరికాలోని డాలస్ నుంచి హైదరాబాద్ వచ్చిన దేవాన్ష్.. అమ్మానాన్నలతో కబుర్లు చెప్పి, పిండి వంటలు తింటూ హాయిగా గడిపేస్తాడని కుటుంబ సభ్యులు అనుకున్నారు. కానీ, అతను ఇంటికెళ్లిన వెంటనే కారు తీసుకొని విజయవాడ హైవే ఎక్కేశాడు. ఎందుకంటే సంక్రాంతి సంబరాల కోసం!! భీమవరం బరిలో వినే కోడి పుంజుల కేకలు.. కోనసీమ ప్రభల కోలాహలాన్ని ఆస్వాదించేందుకు బయల్దేరారు. సంప్రదాయ పంచెకట్టుతో పచ్చని పొలం గట్ల మీద నడవడం.. నాటుకోడి పులుసు, ఆంధ్రా స్పెషల్ అయిన వెదురు బొంగులో వండే చికెన్ తినడాన్ని ఇష్టపడుతున్నారు. అందుకే తెలంగాణ ప్రాంతానికి చెందిన వేలా ది మంది ఎన్ఆర్ఐలు ఆంధ్రా పల్లెల్లో వాలిపోతున్నా రు. తెలుగువారి అతి పెద్ద పండగ సంక్రాంతి అంటే ఒకప్పుడు పిండివంటలు, ముగ్గులు, బంధుమిత్రుల కలయిక.. కానీ, ఇప్పుడు వాటితో పాటు ఆంధ్రా పల్లెల్లో జరిగే సంబరాల్లో పాల్గొనడం, ఆస్వాదించడం ట్రెండ్గా మారింది. అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాల్లో స్థిరపడ్డ తెలంగాణ ప్రవాసులు ఈ సారి తమ సొంతూళ్లకు వెళ్లి ఒకటి రెండ్రోజులు గడిపి ఆ తర్వాత ఏపీ హైవే ఎక్కేస్తున్నారు.

కోడి పందేలు చూసేందుకు క్యూ..
తెలంగాణకు ప్రవాసులు గతంలో తమ స్వగ్రామా ల్లో లేదా హైదరాబాద్లోని ఇళ్లలో పండగ చేసుకుని తిరిగి వెళ్లిపోయేవారు. కానీ, గత ఐదేళ్లుగా ట్రెండ్ పూర్తిగా మారింది. 'హైదరాబాద్లో పండగంటే అపార్ట్మెంట్లో ముగ్గులు వేయడం, టీవీలు చూడడం. ఆంధ్రాలో పండగంటే ఒక జీవం కనిపిస్తుంది' అని అంటున్న తెలంగాణ ఎన్ఆర్ఐలు ఆ ఆనందాన్ని ఆస్వాదించడం కోసం వందల కిలోమీటర్లు ప్రయాణించి ఆంధ్రా జిల్లాలకు వెళుతున్నారు. పందెం కోళ్ల విన్యాసాలు చూడడంతో పాటు అక్కడి కిక్కు కోసం డాలర్లను కూడా లెక్క చేయకుండా ఎన్ఆర్ఐలు తరలివస్తున్నారు. విదేశీయులు సైతం వీటిని వీక్షించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీంతో కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే సంక్రాంతి సంబరాలు అంతర్జాతీయ కార్యక్రమంగా మారాయి. సంక్రాంతి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల మధ్య సరిహద్దులను చెరిపేసింది. 'మా ఊరు ఖమ్మం అయినా.. సంక్రాంతికి భీమవరం వెళ్లకపోతే పండగ చేసుకున్న ట్లే ఉండదు' అని లండన్లో స్థిరపడ్డ వ్యాపారి ఎన్.చక్రవర్తి చెబుతున్నారు. నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన ఈశ్వర్ అమెరికాలో స్థిరపడ్డారు. సంక్రాంతికి ఎప్పు డూ సొంతూరు వెళ్లే ఆయన.. ఈ సారి ప్లాన్ మా ర్చారు. నాలుగురోజుల ముందే ఇండియాకు చేరుకున్న ఈశ్వర్.. స్నేహితులతో కలిసి ఐదు రోజుల పాటు ఆంధ్రాలో సంప్రదాయ వేడుకల్లో మునిగి తేలేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 'పంచె కట్టి పొలాల గట్ల మీద తిరుగుతూ.. ఆంధ్రాలో సంక్రాంతి జరుపుకోవడం ఒక అనుభూతి' అని ఉత్సాహంగా చెబుతున్నారు. హైదరాబాద్కు చెందిన రితీశ్రెడ్డి అమెరికాలోని డాలస్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారు. ఏటా సంక్రాంతికి హైదరాబాద్ వచ్చే అతను ఈసారి తన మిత్రులతో కలిసి పశ్చిమగోదావరి జిల్లాలోని మా రుమూల పల్లెలో పండగ జరుపుకోవడానికి వెళ్లారు. నిజామాబాద్కు చెందిన రవి దుబాయ్ నుంచి రాగానే ఒకరోజు ఇంటి దగ్గర ఉండి సంక్రాంతికి ఆంధ్రాకు వెళ్లారు. ఆస్ట్రేలియాలో ఉంటున్న జక్కుల సాత్విక్ సొంతూరు మహబూబాబాద్కు వచ్చీరాగానే తండ్రి రామారావుతో కలిసి భీమవరం వెళ్లి సంక్రాంతి అక్కడే జరుపుకొంటున్నారు. ఇలా అనేక మంది ఎన్ఆర్ఐలు ఆంధ్రా బాట పట్టారు.

నులక మంచం.. పంచెకట్టు..
అమెరికాలో ఏసీ గదుల్లో సూట్లు బూట్లు వేసుకుని కార్పొరేట్ కొలువులు చేసే ఎన్ఆర్ఐలు ఇప్పుడు నులక, మడత మంచాల మీద సేద తీరుతున్నారు. తెల్లవారుజామునే నిద్రలేవడం, సంప్రదాయబద్ధంగా పంచె కట్టడం, పచ్చని పొలం గట్ల మీద నడుస్తూ ఆ చల్లని గాలిని ఆస్వాదించడం వారికి ఎంతో తృప్తినిస్తోంది. సంక్రాంతి పిండి వంటలతో పాటు ఇప్పుడు ఆంధ్రా పల్లెల్లో కొత్త వంటకాల తయారీ ఎక్కువైంది. ఆ రుచికి తెలంగాణ ఎన్ఆర్ఐలు ఫిదా అయిపోతున్నారు. మట్టిపొయ్యి మీద నాటుకోడి పులుసు, 'బొంగులో చికెన్' బిర్యానీలను ఇష్టంగా తినేస్తున్నారు.

గ్లోబల్ వెలుగులు విరజిమ్ముతున్న సంక్రాంతి!
ఆంధ్రాలోని పట్టణాలు, పల్లెలు ఇప్పుడు జనసంద్రంగా మారాయి. విజయవాడ, రాజమండ్రి, భీమవరం, తాడేపల్లిగూడెం, ఏలూరు, కాకినాడ వంటి నగరాల్లో లాడ్జిలు వారం రోజుల ముందే బుక్ అయిపోయాయి. హోటళ్లు దొరక్కపోవడంతో పల్లెటూర్లలోని ఇళ్లను అద్దెకు తీసుకునే 'హోం స్టే' సంస్కృతి పెరిగింది. ఒక్కో ఇంటికి మూడు రోజులకు గాను రూ.20–50 వేల వరకు చెల్లించేందుకు ఎన్ఆర్ఐలు వెనకాడడం లేదు. ఇలాంటి సమయంలో స్నేహమే అతిథి గృహంగా మారుతోంది. ఆదిలాబాద్కు చెందిన ఎన్ఆర్ఐ మెండెం కిరణ్కు కాకినాడలోని తన మిత్రుడు పితాని చలం ఇంటికి వెళ్లారు. చలం కుటుంబం ఆయనకు ఆతిథ్యం ఇచ్చింది. పొద్దున్నే వేడివేడి గారెలు, మధ్యాహ్నం నాటుకోడి పులుసు, సాయంత్రం బొంగులో చికెన్ విందులతో ఎన్ఆర్ఐలు ఖుషీ చేస్తున్నారు. ఈ వలసల వల్ల ఆంధ్రా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఒక్కసారిగా ఊపందుకుంది. కారు అద్దెలు, హోటళ్ల చార్జీలు, పిండి వంటల ఆర్డర్లు, నాటు కోడి భోజనాలు ఇలా ప్రతిదీ రెట్టింపు ధర పలుకుతోంది. సంక్రాంతి అంటే ఇప్పుడు తెలుగు వాళ్ల పండగ మాత్రమే కాదని.. అది 'సౌత్ ఇండియా కార్నివాల్'లా మారిందని అంటున్నారు. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో జరిగే సంక్రాంతి ఇప్పుడు గ్లోబల్ వెలుగులు విరజిమ్ముతోంది.

# బోగి మంటల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు పత్రులను కాల్చుతూ బీ.ఆర్.ఎస్ పార్టీ వినూత్న నిరసన

- కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం... నమ్మిన ప్రజలను నట్టేటాముంచడం వారి నైజం
- మోసపూరిత కాంగ్రెస్ పార్టీ పాలనను చరమగీతం పాడాలి
-రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్








**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం...అబద్ధాల ప్రచారాలతో అమలు కాని హామిలను ఇచ్చి అధికారం లోకి వచ్చి ప్రజలను మోసం చేసి వారిని అరిగోస పెడుతుందని మోసపూరిత కాంగ్రెస్ పార్టీ కి చరమగీతం పాడాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రదాన చౌరస్తాలో బోగి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 420 హామీలు పత్రులను బోగి మంటల్లో వేసి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బీ.ఆర్.ఎస్ శ్రేణులు వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓటేస్తే ప్రజలను నట్టేటా ముంచారన్నారు. కేసీఆర్ గారి పదేళ్ల పాలనలో రైతు రాజ్యం తీసుకువచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు. 2 ఎళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రైతంగానికి కన్నీళ్లే మిగిలాయన్నారు. కేసీఆర్ హాయంలో రైతులకు రైతుబంధు రైతు బీమా సకాలంలో ఎరువుల పంపిణీ 24 గంటల ఉచిత కరెంటు అందించి రైతుల కళ్లల్లో అనందం నింపారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు కళ్లల్లో కన్నీరు మాత్రమే మిగిలిందని, రైతులను రోడ్డు మీదకు తీసుకువచ్చిన ఘనత రెవంత్ సర్కార్ దక్కుతుందని యూరియా కోసం రోజుల తరబడి దుకాణాలు ముందు ఎదురుచూడాల్సిన దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో వచ్చిందన్నారు. రామగుండం లో రెండు సంవత్సరాలుగా కమీషన్లు కుల్చివేతలు చిరువ్యాపారులను రోడ్డుమీద తీసుకువచ్చారే తప్ప ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది ఏమి లేదన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీ పాలన ను చరమగీతం పాడాలనీ మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని,నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్ సంహచలం రత్నకర్ జిట్టవేన ప్రశాంత్ సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ కొడి రామకృష్ణ భానుచందర్ ఆవునూరి వెంకటేష్ కనకరాజ్ పవన్ ప్రదీప పాల్గొన్నారు

# షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రంగవల్లుల ముగ్గుల పోటీలు





**ఓదెల/ పెద్దపల్లి జనవరి 14(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో ఘనంగా రంగురంగుల రంగవల్లుల పోటీలు గ్రామ ఆడపడుచులంతా ఒక దగ్గర చేరి రంగురంగుల రంగవల్లులు వేసి అందర్నీ ఆకర్షించారు భారతీయ సాంస్కృతిక సాంప్రదాయాల కచ్చితంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ ను షణ్ముఖ అగ్రిటెక్ అధికారులు మరియు గ్రామ సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి ఘనంగా శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటేనే ఇంటి ముందట రకరకాల రంగవల్లులతో గ్రామానికి ఒక వన్నెతెచ్చే ఈ పండగ సంక్రాంతి పండగని ఈ పండుగకు కొత్త అల్లుళ్ల రాకతో కొత్త సందడి నెలకొంటుందని మరియు రంగవల్లులు వేసి అందులో గొబ్బెమ్మలను పెట్టి ఘనంగా తెలుగింటి ఆడపడుచులు రంగ రంగ వైభవంగా జరుపుకునే ఈ పండగ అని అన్నారు గ్రామ ప్రజలకు మరియు అధికారులకు భోగి పండుగ మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా. షణ్ముఖ అగ్రిటెక్ ఆధ్వర్యంలో ఇలాంటి ముగ్గుల పోటీలను నిర్వహించడం గొప్ప విషయం అని అన్నారు మహిళల్లో దాగి ఉన్న కళాత్మక ప్రతిభను వెలికితీయడం, సంప్రదాయ గ్రామీణ సంస్కృతిని కాపాడడం, పండుగల ఆనందాన్ని సమాజమంతా పంచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అని అన్నారు , మహిళలు తరతరాలుగా కొనసాగిస్తున్న సంప్రదాయ కళలు గ్రామీణ సంస్కృతికి ప్రాణం పోస్తున్నాయని అన్నారు. ముగ్గులు, రంగవల్లులు వంటి కళలు పండుగల సమయంలో మాత్రమే కాకుండా సమాజ ఐక్యతను పెంపొందించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో ఉత్సాహాన్ని పెంచి, పండుగ వాతావరణాన్ని మరింత ఉల్లాసంగా మారుస్తాయని అభినందించారు. ఈ సందర్భంగా షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ గుండ్ల స్వామి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సంగం శ్రీనివాస్ మాట్లాడుతూ, సంస్థ ఎల్లప్పుడూ రైతులు, మహిళలు, గ్రామీణాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్యంగా మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.
మహిళల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలు విశేష ఆదరణ పొందాయి. పోటీల్లో పాల్గొన్న మహిళలు రంగురంగుల, తో కళాఖండాలను ఆకట్టుకునే ముగ్గులు వేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.



జవాను లేకపోతే దేశానికి రక్షణ లేదు. రైతు లేకపోతే మెతుకు లేదు

అనే ముగ్గు. ప్రథమ బహుపది అందించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నిర్వాహకులు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఇరుకుల్ల శ్రీనివాస ట్రేడింగ్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ సర్పంచ్ రాగిడి మంగ––శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ మనోజ్ క్రాంతివీర్, వార్డు సభ్యులు మాచర్ల మధుకర్, దొడ్డిపల్లి శ్రీనివాస్, బంగారి పద్మ, వంగల సంధ్యారాణి, పూదరి సుమలత, మేడిచెల్లిమల వేణుగోపాల్, అగ్గి శ్రీనివాస్, ముంజల శ్రీధర్, కటుకూరి సునీత, ఏరియా మేనేజర్ కంకణాల శ్రీనివాస్, సేల్స్ ఆఫీసర్ ముక్కెర ఆంజనేయులు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, మైపాల్, లక్పతి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖైరతాబాద్ సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్








**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఖైరతాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. పతంగులను ఎగరవేసి ఆనందంగా గడిపారు. ముగ్గుల పోటీలు హరిదాసుల కీర్తనలు ఇతర సంస్కృతి నీ ప్రదర్శించే ఈ సంక్రాంతి ఉత్సవాలను ఆయన వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్‌లతో కలిసి ఆయన సందడి చేశారు.
సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ పేర్కొన్నారు.
కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గుల పోటీలతో సంబరాలను ఉత్సాహభరితంగా నిర్వహించారు.

# తెలంగాణ అర్చకుల సమస్యల పరిష్కారించాలని మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణలోని దేవాలయ అర్చకులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించాలంటూ, థర్డ్ పార్టీ ఎంక్వయిరీలను తక్షణమే నిలిపివేయాలంటూ తెలంగాణ దీప దూప నైవేద్య అర్చక సంఘం ప్రతినిధులు రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు నిట్టూరీ సతీష్ శర్మ , పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఏటూరి శ్రావణాచార్యులు పాల్గొన్నారు.
ఈ వినతి పత్రంలో అర్చకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. ముఖ్యంగా, దేవాలయాల్లో అర్చకుల పనితీరుపై థర్డ్ పార్టీ ఎంక్వయిరీలు నిర్వహించడం వల్ల వారు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఇది వారి సేవలను ప్రభావితం చేస్తోందని పేర్కొన్నారు. అలాగే, వేతనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు, దేవాలయ నిర్వహణలో అర్చకుల పాత్రను గుర్తించడం వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.
నిట్టూరీ సతీష్ శర్మ మాట్లాడుతూ, “తెలంగాణలోని దేవాలయాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు. అర్చకులు ఈ వారసత్వాన్ని కాపాడుతున్నారు. కానీ వారి సమస్యలు పరిష్కరించకపోతే, దేవాలయ సేవలు దెబ్బతింటాయి. థర్డ్ పార్టీ ఎంక్వయిరీలు అనవసరమైనవి వాటిని నిలిపివేయాలి” అని అన్నారు. ఏటూరి శ్రావణాచార్యులు మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలోని అర్చకుల సమస్యలను వివరించారు. “మా సమస్యలు పరిష్కరించడంతో పాటు, అర్చకులకు భద్రత సమాన అవకాశాలు కల్పించాలి” అని కోరారు.మంత్రి కొండా సురేఖ ఈ వినతి పత్రాన్ని స్వీకరించి, అర్చకుల సమస్యలపై త్వరలోనే చర్చలు జరిపి, సానుకూల నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. “దేవాదాయ శాఖలో అర్చకుల పాత్ర చాలా ముఖ్యమైనది. వారి సమస్యలను పరిగణనలోకి తీసుకుని, థర్డ్ పార్టీ ఎంక్వయిరీలపై సమీక్ష చేస్తాం” అని ఆమె పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన నడిమింటి శ్రీనివాస్

## (రజక నేషనల్ దోబి రిజర్వేషన్ సంగ్ జాతీయ అధ్యక్షులు)

జడ్చర్ల పట్టణ ప్రతినిధి: జడ్చర్ల టౌన్ కష్టాలను దహించే భోగి మంటలు, పంటలు ఇంటి గడపన చేరే తరుణంలో సకల సిరి సంపదలు, అష్టైశ్వర్యాలు అందించేలా ఈ సంక్రాంతి, కనుమ సాగాలని నడిమింటి శ్రీనివాస్ (రజక నేషనల్ దోబి రిజర్వేషన్ సంగ్ జాతీయ అధ్యక్షులు) అన్నారు. ఈ నేపథ్యంలో నడిమింటి శ్రీనివాస్ మాట్లాడుతూ...భోగి మంటల వెలుగులతో చీకటి రోజులకు వీడ్కోలు చెప్పుతూ, కొత్త ఆశలకు ఆహ్వానం పలికే సమయం ఇది. పాతదాన్ని వదిలి, కొత్తదాన్ని ఆహ్వానించే భావనతో మొదలయ్యే ఈ పండుగ రైతు గుండెల్లో ఆనందాన్ని నింపుతుంది. పొలాల్లో పంటలు చేతికందిన వేళ, ఇంటింటా శుభకార్యాల సందడి, పిల్లల నవ్వులు, పెద్దల ఆశీస్సులు ఇవన్నీ కలిసి భోగిని ఒక పండుగగా కాదు, ఒక అనుభూతిగా మార్చేస్తాయి. ముగ్గుల మధ్య అమ్మవారి ఆశీర్వాదం, గొబ్బెమ్మల మధ్య పల్లె గౌరవం ఇదే మన సంక్రాంతి అందం. భోగి తర్వాత వచ్చే సంక్రాంతి, కనుమ తెలుగు సంస్కృతికి అసలైన పండుగల మణిహారంలా నిలుస్తాయి. ఆవుల పూజలతో కనుమ బంధువుల కలయికతో సంక్రాంతి మట్టి వాసన, పల్లె అందాలు, సంప్రదాయ వంటకాలు అన్నీ కలిసి మన మూలాలను గుర్తు చేస్తాయి. భోగి నుంచి కనుమ వరకూ జరిగే ఈ మూడు రోజుల పండుగ కేవలం వేడుక కాదు, తెలుగు జీవనశైలికి ప్రతిరూపం అని నడిమింటి శ్రీనివాస్ (రజక నేషనల్ దోబి రిజర్వేషన్ సంగ్ జాతీయ అధ్యక్షులు) అన్నారు.



# సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా

శేరిలింగంపల్లి ప్రతినిధి తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మకర సంక్రాంతి భారతదేశంలోని ప్రధాన పండుగల్లో ఒకటి, సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే ఈ రోజును సంక్రాంతిగా జరుపుకుంటారు. ఇది రైతుల కష్టానికి గుర్తింపు, ప్రకృతికి కృతజ్ఞత తెలిపే పండుగగా చెప్పుకోవచ్చు. ఈ పండుగను ప్రధానంగా మూడు రోజులు జరుపుకుంటారు. భోగి, సంక్రాంతి, కనుమ. ఈ మూడు రోజులు కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆనందంగా పండుగను చేసుకుంటారు అన్నారు.



# ఇంటిపెద్ద అకాల మరణంలోనూ.. ఇద్దరు అంధులకు వెలుగులు

- బసంత్ నగర్ వాసి అకాల మరణం
- నేత్రదానం చేసిన కుటుంబం
- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబం, తీరని విషాదంలోనూ మానవత్వాన్ని చాటుకుంది. కుటుంబ పెద్దను కోల్పోయిన దుఃఖాన్ని దిగమింగుకుని, ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది. హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ దేవరకొండ ప్రకాష్ (57) బుధవారం మృతి చెందారు. కష్టపడి పనిచేస్తూ కుటుంబాన్ని పోషించిన ప్రకాష్ అకాల మరణం వారి కుటుంబాన్ని తీవ్రంగా కలిచివేసింది. గోదావరిఖనిలోని మేదరిబస్తీ టర్నింగ్ లో చాలా కాలం చెప్పులు కుట్టిన ప్రకాష్, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కొంతకాలంగా హైదరాబాద్‌లో కుటుంబంతో ఉంటూ, అద్దె ఇంట్లో నివసిస్తూ జీవనం సాగించారు. కాగా, భర్త అకాల మరణంతో భార్య రమ, తండ్రి మరణంతో దిగ్భ్రాంతికి గురైన కొడుకు ఉదయ్ ప్రకాష్, కూతుళ్లు--అల్లుళ్లు మౌనిక--నరేష్, మానస--ప్రభుదాస్ తీవ్ర విషాదంలో మునిగిపోయారు. అయినా, మృతుని ద్వారా సమాజానికి ఉపయోగం కలిగేలా ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. మృతుని నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపు వస్తుందని ప్రకాష్ స్నేహితుడు, మాజీ పోలీస్ కానిస్టేబుల్, సదాశయ ఫౌండేషన్ జిల్లా సలహాదారులు దేవీ లక్ష్మీనర్సయ్య కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీనికి స్పందించిన కుటుంబ సభ్యులు, ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన దుఃఖంలోనూ మానవతా దృక్పథంతో నేత్రదానానికి అంగీకరించారు. దీంతో హైదరాబాద్‌లోని వాసన్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ల సహకారంతో ప్రకాష్ నేత్రాలను విజయవంతంగా దానం చేశారు. ఈ దాతృత్వంతో ఇద్దరు అంధుల జీవితాల్లో కొత్త వెలుగు



నిండనుంది. పార్థీవ దేహాన్ని బుధవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి బసంత్ నగర్ కు తరలించారు. ఈ స్ఫూర్తిదాయక నిర్ణయానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, మారెల్లి రాజిరెడ్డి, లగిశెట్టి చంద్రమౌళి, భీష్మాచారి, కే.ఎస్. వాసు, వెల్ది అనంతరాములు కవిత, ఫౌండేషన్ పాలకుర్తి మండల అధ్యక్షుడు భీమనపల్లి పృధ్వీరాజ్, చింతకింద కనకయ్యతోపాటు రామగుండం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్ర కుమార్, ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి, పి. మల్లికార్జున్, మాజీ కానిస్టేబుల్ దేవీ లక్ష్మీనర్సయ్య కుటుంబాన్ని ప్రశంసించారు. ప్రకాష్ అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కోల్ ఇండియా పోటీలకు వెలుతున్న సింగరేణి కళాకారులకు ఆత్మీయ వీడ్కోలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొనడానికి ప్రయాణమవుతున్న ఆర్జి-1, 2 సింగరేణి కళాకారులను ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ కవ్వంపల్లి స్వామి, ఏరియా సూపర్‌వైజర్ హనుమాన్ దాస్ రమేష్, సీనియర్ కళాకారుడు కాసిపాక రాజమౌళి ఆత్మీయంగా అభినందించి వీడ్కోలు పలికారు. బుధవారం గోదావరిఖని సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల మందమర్రిలో జరిగిన కంపెనీ స్థాయి సాంస్కృతిక పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించి, కోల్ ఇండియా పోటీలకు ఎంపికైన కళాకారులను ఘనంగా సన్మానించారు. లైట్ సాంగ్ విభాగంలో దార సుశీల, మౌతార్గన్ విభాగంలో ఆదిల్ మొహమ్మద్, కవాలి టీమ్ విభాగంలో సాన జలపతి, పులియాల సతీష్ కుమార్, పొన్నాల శంకర్, నోవా శ్యామ్, కనకం రమణయ్య, రాకేష్, రాజారామ్, ప్రేమ్ కుమార్ ఈ నెల 15 నుంచి డబ్ల్యూసీఎల్ నాగపూర్‌లో నిర్వహించనున్న కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో కోల్ ఇండియా సాంస్కృతిక పోటీల్లో సింగరేణి కళాకారులు ఎన్నో బహుమతులు సాధించి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చారని, కళాకారులను మరింతగా ప్రోత్సహిస్తే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తారని పేర్కొన్నారు. అలాగే ఇటీవల మంచిర్యాలలో నిర్వహించిన లఘుచిత్ర పోటీల్లో జ్యూరీ బహుమతి సాధించిన 'అల వృద్ధాశ్రమములో' లఘుచిత్ర నిర్మాత పులియాల సతీష్ కుమార్ కు, దర్శకుడు చంద్రపాల్ అతిథుల చేతుల మీదుగా అవార్డు మెమొంటోను అందజేశారు. అనంతరం కళాకారులు సీనియర్ కళాకారులు కవ్వంపల్లి స్వామి, కాసిపాక రాజమౌళిని శాలువాలతో ఆత్మీయంగా సత్కరించారు.

# సర్కారీ ఇంటర్‌నెట్‌ను వాడేదెప్పుడు..

హైదరాబాద్, జనవరి 14 : రాష్ట్ర ఖజానాకు భారంగా మారిన ఆర్థిక అంశాలపై దృష్టి సారించిన ప్రభుత్వం.. వాటిని ఒక్కొక్కటిగా నియంత్రించే చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రైవేటు భవనాల్లో అద్దెకు కొనసాగిస్తున్న ప్రభుత్వ విభాగాలను వెంటనే సొంత భవనాల్లోకి మారాలని ఆదేశించింది. తద్వారా ఏడాదికి రూ.800 కోట్ల వరకు ఆదా అవుతుందని ప్రభుత్వ వర్గాలు తేల్చాయి. కానీ, అద్దె భవనాలకు కిరాయితోపాటు ఆయా కార్యాలయాలకు అవసరమైన ఇంటర్‌నెట్ కోసం కూడా అదే స్థాయిలో ప్రభుత్వ విభాగాలు ఖర్చు చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ/ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరిధిలోని ఇంటర్‌నెట్‌నే వాడుతున్నాయి. ఇందుకోసం ఏడాదికి దాదాపు రూ.450 కోట్లు చెల్లిస్తున్నట్టు ప్రాథమిక అంచనాల్లో తేలిందని సమాచారం. స్టేట్ వైడ్ ఏరియా నెట్‌వర్క్ (స్వాన్) కింద 1,057 సంస్థలకు ఇంటర్‌నెట్ అందిస్తున్న ఓ కంపెనీకి ఏడాదికి రూ.38 కోట్లు చెల్లిస్తున్నట్లు తెలిసింది. కేవలం సచివాలయంలో నెట్ వినియోగానికే ఏడాదికి సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతున్నట్లు సమాచారం. ఇలా భవనాల అద్దె రూ.800 కోట్లు, ఇంటర్‌నెట్ కోసం రూ.450 కోట్లు కలిపి ఏడాదికి రూ.1,250 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్టు తేలింది. అద్దె భవనాలు, ప్రైవేటు ఇంటర్‌నెట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి ఉన్నప్పటికీ.. 2020లో ప్రభుత్వ పరిధిలో ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చింది. భారత్‌నెట్ ఫేజ్-2 కింద ఐటీ, పరిశ్రమల శాఖ పరిధిలోని 'తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్' (టీ-ఫైబర్) ద్వారా ప్రభుత్వం ఇంటర్‌నెట్‌ను అందిస్తోంది. 2020 నుంచి ఇది అందుబాటులో ఉన్నా.. ప్రభుత్వ సంస్థలు ఇప్పటివరకు దీనిని వాడుకోవడంలేదు.

**జీవో జారీ చేసినా..**

ప్రభుత్వం ఖర్చు తగ్గించుకునే చర్యల్లో భాగంగా.. రాష్ట్రంలోని ప్రభుత్వ/ప్రభుత్వరంగ సంస్థలు, అర్బన్/రూరల్ లోకల్ బాడీలు సహా ఇతర ప్రభుత్వ అనుబంధ సంస్థలన్నీ 'టీ-ఫైబర్' ఇంటర్‌నెట్ సేవలను తీసుకోవాలని ఆదేశిస్తూ 2024 డిసెంబరు 8న జీవో ఎంఎస్ నంబరు 9ని జారీ చేసింది. ప్రభుత్వ పరిధిలోని ఇంటర్‌నెట్ కోసం ఆయా శాఖలు, విభాగాల్లో ప్రత్యేకంగా నోడల్ అధికారులను కూడా నియమించాలని సూచించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ/ప్రభుత్వరంగ సంస్థలు సహా మొత్తం 1,86,547 ప్రభుత్వ అనుబంధ విభాగాలు టీ-ఫైబర్ ఇంటర్‌నెట్ వాడాలని ఆదేశించింది. కానీ, ఆ ఉత్తర్వులు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇప్పటివరకు 5 శాతం ప్రభుత్వ సంస్థలు కూడా ఈ కనెక్షన్ తీసుకోలేదని తెలుస్తోంది. కాగా, ప్రైవేటు భవనాల్లో అద్దెకు కొనసాగుతున్న ప్రభుత్వ విభాగాలన్నీ.. త్వరలో సొంత భవనాల్లోకి వెళ్లనున్న నేపథ్యంలో అప్పుడైనా సర్కారీ ఇంటర్‌నెట్‌ను వినియోగిస్తారా, లేదా అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మండలాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని ప్రభుత్వ సంస్థలు సొంత భవనాల్లోకి వెళ్తున్న క్రమంలో టీఫైబర్ ఇంటర్‌నెట్‌నే వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది. తద్వారా ఇంటర్‌నెట్ వినియోగం కోసం ప్రస్తుతం చేస్తున్న ఖర్చులో కొంతైనా తగ్గుతుతుందని భావిస్తున్నట్లు సమాచారం.

**సైబర్ దాడులను తట్టుకునేలా ప్రభుత్వ నెట్..**

ప్రస్తుతం ప్రభుత్వ పరిధిలోని టీ-ఫైబర్ ద్వారా అందిస్తున్న ఇంటర్‌నెట్‌తో ప్రభుత్వ సంస్థలకు ప్రత్యేకంగా 'వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్' (వీపీఎన్)ను కేటాయిస్తుంది. ఇది పబ్లిక్‌కు ఒకలా, ప్రభుత్వానికి మరోలా పనిచేస్తుంది. తద్వారా ప్రభుత్వ పరిధిలోని వెబ్‌సైట్‌లు, ఇతరత్రా సర్వీసు ప్రొవైడర్లు ఏవీ సైబర్ దాడుల బారిన పడకుండా ఉండే అవకాశం ఉంది. తాజాగా భూ భారతి పోర్టల్‌లో వెలుగుచూసిన లోపాలను కూడా కనిపెట్టే అవకాశం ప్రభుత్వ ఇంటర్‌నెట్‌లో ఉందని, ఆ మేరకు అవసరమైన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చారని సంబంధిత శాఖ అధికారులు చెబుతున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి కేటాయించిన వీపీఎన్‌లోకి ఎక్కడైనా ఎవరైనా సైబర్ రూపంలోగానీ, ప్రైవేటుగా గానీ చొరబడితే వెంటనే అప్రమత్తం చేసే వ్యవస్థ కూడా ఉందని అంటున్నారు. కాగా, ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటి నుంచి పోలీసు శాఖలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, 28 పోలీ?అబశ్రీశ్రీసస్టేషన్లు, టీఎస్ ఎస్పీడీసీఎల్, రైతు వేదికలు, స్త్రీ నిధి, సెర్ప్‌తోపాటు మరికొన్ని విభాగాలు టీ-ఫైబర్ ఇంటర్‌నెట్‌ను వాడుతున్నాయి. తాజాగా పాఠశాల విద్యాశాఖ పరిధిలో 10 వేల పాఠశాలలతోపాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) ఇంటర్‌నెట్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతూ టీ-ఫైబర్‌కు విజ్ఞప్తులు చేశాయని సమాచారం. మొత్తం 1,86,547 ప్రభుత్వ శాఖలు, విభాగాలకు టీ-ఫైబర్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులు గుర్తించారు.

**గ్లోబల్ సమ్మిట్ కోసం 10 గిగాబైట్ల నెట్ అందించిన 'టీ-ఫైబర్'**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్-2025 సదస్సు కోసం 2జీ సిగ్నల్స్ కూడా అందుబాటులో లేని ఫ్యూచర్ సిటీలో 5జీ సిగ్నల్స్‌ను 'టీ-ఫైబర్' అందుబాటులోకి తెచ్చింది. దాదాపు 10 గిగాబైట్ల మేర నెట్‌ను ఎక్కడా చిన్న లోపం లేకుండా అందించింది. ఈ క్రమంలోనే ప్రభుత్వ పరిధిలోని ఇంటర్‌నెట్‌ను అన్ని విభాగాలకు టీ-ఫైబర్ ద్వారానే అందించాలనే నిర్ణయానికి సర్కారు వచ్చినట్టు తెలిసింది. దీనిపై త్వరలో ఆయా శాఖలకు, విభాగాలకు సూచనలు వెళ్లనున్నట్టు సమాచారం. ఇప్పటికే ఈ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 42 వేల కిలోమీటర్ల మేర భూగర్భ వైర్ల లైన్‌ను ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ అందించేందుకు సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,86,547 ప్రభుత్వ శాఖలు, విభాగాలకు టీ-ఫైబర్ కనెక్షన్ ఇవ్వాలని అధికారులు గుర్తించారు.




# లింగాపూర్ లో పలు కుటుంబాలను పరమర్శించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

లింగాపూర్ 29వ డివిజన్లో ఇటివల మృతి చెందిన కుటుంబాలను రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ పరమర్శించారు. ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడిన కందుల తిరుపతి- స్రవంతి దంపతుల మృతి చెందగా వారి కుటుంబాన్ని అలాగే ఆత్మహత్యకు పాల్పడిన ఆడెపు శ్రీకాంత్ కుటుంబాన్ని, ప్రమాదంలో మరణించిన సిరిపురం అఖిల్ కుటుంబాన్ని, నగనూరి లక్ష్మి కుటుంబాన్ని పరమర్శించారు. బిజెపి నాయకులు కందుల పోచం తల్లి ఇటివల మృతి చెందగా కందుల పోశం సంధ్యారాణి ని , జాపతి ప్రభాకర్, శ్రీనివాస్ పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు మారుతి, రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, నాయకులు ఆర్షనపల్లి శ్రీనివాస్,నిమ్మరాజుల సాగర్, కందుల సత్తయ్య, ఆర్షణపల్లి రాజు, నిమ్మరాజుల రవి,ఆర్షన పెల్లి శ్రీకాంత్, జాపతి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతి నగర్ ఎన్టిపిసి టౌన్‌షిప్‌లో భోగి పండగ వేడుకలు







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి టౌన్‌షిప్‌లో భోగి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హనుమాన్ ఆలయంలో భోగిమంటల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాతదాన్ని విడిచిపెట్టి కొత్తదాన్ని ఆహ్వానించే సంకేతంగా భోగి పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చందన్ కుమార్ సమంత హాజరై భోగిమంటల్లో పాల్గొన్నారు. ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భోగిమంటలను వెలిగించారు.

ఈ వేడుకలో గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, సాగర్ రాజు సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ రాఘవేంద్ర, గిరిధర్, చెప్పాలా శ్రీపతిరావు ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కార్యదర్శి నవనీత్ రాథోడ్, మహేష్ రంజిత్ మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత మల్లయ్య, కే. వెంకటరెడ్డి, రాజు తదితరులు పాల్గొని భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

భోగి పండుగ ద్వారా సమాజంలో ఐక్యత, సంప్రదాయ విలువలు పెంపొందుతాయని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం భక్తి భావంతో, పండుగ వాతావరణంలో ప్రశాంతంగా సాగింది.

# గోదావరిఖని లో మేదరి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ ఏరియా మేదరి కుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో సుమారు 40 మంది మహిళలు పాల్గొనగా న్యాయ నిర్ణేతగా ప్రముఖ వైద్యనిపుణురాలు లక్ష్మీవాణి వ్యవహరించారు. ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి రెడ్డి లక్ష్మి, ద్వితీయ బహుమతి పిల్లి చంద్రకళ, తృతీయ బహుమతి లత, కన్సోలేషన్ బహుమతులుగా పిల్లి రాజేశ్వరి, శనిగరపు లతకు రావడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు కూడా వాటి స్పెషల్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు రెడ్డి భాస్కర్, కోశాధికారి బొమ్మిడి రాజనర్సు, కుల సంఘ పెద్దలు ములుమూరి శంకరయ్య, పిల్లి బాపు, రెడ్డి శ్యాంప్రసాద్, రెడ్డి శ్రీనివాస్, పిల్లి రమేష్, యనమనగండ్ల మధురయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు సులువ సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

# జననాయకునికి జన్మదిన శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిధి: శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అసోసియేషన్ మెంబర్స్ షేక్ చాంద్ పాషా ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని పలువురు నాయకులు తెలిపారు.



### పురిగరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్

# పెరిక కుల సంఘ సర్వసభ్య సమావేశం..!





- **నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పురిగరి క్షత్రియ రామగుండం కార్పొరేషన్ పెరిక కుల సంఘ కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రశాంత్ నగర్ లో సర్వసభ్య సమావేశం గురువారం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పెరిక సంఘం మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి రామగుండం ఎల్ఐసి మేనేజర్ గోపతి మల్లేశం హాజరై, నూతన సంవత్సర 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ,పెరిక సంఘం సభ్యులు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో మరింతగా ముందుకు రావాలని, యువత సంఘటితంగా పనిచేస్తే సమాజానికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా బలపడాలని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా సంఘం నాయకులు కృషి చేయాలని కోరారు.

రామగుండం ఎల్ఐసి మేనేజర్గోపతి మల్లేశం మాట్లాడుతూ...

పెరిక సంఘం ఐక్యతతో ముందుకు సాగితే ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మరిన్ని అవకాశాలు దక్కుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలని, బీమా, పొదుపు అలవాట్ల ద్వారా కుటుంబాల ఆర్థిక భద్రతను పెంచుకోవాలని సూచించారు. సంఘం చేపట్టే ప్రతి సామాజిక కార్యక్రమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పెరిక సంఘ అధ్యక్షులు పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మారుత రాజేశం, కోశాధికారి కందుల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మీస రఘురాం, బోళ్ల చంద్రశేఖర్, గోపతి కనకరాజు, ఎంబడి కొమురయ్య, పోకల నాగయ్య, ప్రచార కార్యదర్శులు బుద్దె సత్యనారాయణ, మీస వికాస్. అలాగే బోడకుంటి చొక్కయ్య, బండి చంద్రమౌళి, కానిగంటి శ్రీనివాస్, దుండె మల్లేశం, లగిశెట్టి చంద్రమౌళి, ఆళ్ల సత్యనారాయణ, పెట్టెం రాములు, అచ్చ వేణు, కోటరాజు, మద్ది కుమార్, బేర ఈశ్వరయ్య, ఇత్తినేని రాము, అల్లం సత్తయ్య, బోడకుంటి లక్ష్మణ్, కోడూరు తిరుపతి, పిట్టెం వెంకటేశ్వర్లు, కందుల సతీష్, కోడూరు ప్రవీణ్, లగిశెట్టి మధు, మీస కనకరాజు, ఆకుల సత్యనారాయణ, మైదం శెట్టి లక్ష్మణ్, కందుల శ్రీనివాస్, మధుకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# నిరుపేద మహిళకు కుట్టుమిషన్ అందజేత...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 వైరా ( అక్షరం న్యూస్ )

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో. లయన్స్ క్లబ్ కోశాధికారి గద్దె నీరజ పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు సాయిబాబా మందిరంలో లయన్ మెంబర్ తిరుపతి శ్రీనివాసరావు చొరవతో కుట్టు మిషన్ ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా బుధవారం జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఎంతో మంది నిరుపేదలను ఆదుకుంటూ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందుందని ఆయన తెలిపారు ఇందిరమ్మ కాలనీకి చెందిన ప్రమాదవశాత్తు గాయపడిన మహిళకు లగడపాటి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు అందించామని అదే స్ఫూర్తితో ఎంతోమంది చదువుకు దూరమైన నిరుపేద విద్యార్థులను గతంలో కూడా ప్రభాకర్ రావు ఆదుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఇదే స్ఫూర్తితో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న క్లబ్ కోశాధికారి గద్దెనీరజ ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు కూడా ఈరోజు జరుపుకోవడం ఆనందదాయకమని ఆయన అన్నారు. ప్రతి క్లబ్ సభ్యులు తమ తమ పెళ్లిరోజులు పుట్టినరోజులు సేవా కార్యక్రమాలకు సేవ ద్వారా అందించి అర్హులైన నిరుపేదలను అందర్నీ ఆదుకోవాలని సూచించారు. లయన్స్ క్లబ్ సభ్యులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలను మురళీకృష్ణ తెలియజేశారు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి లయన్స్ క్లబ్ సభ్యులందరూ ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ తిరుపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లోసంక్రాంతి శోభ..



- **సంక్రాంతి వచ్చింది తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మెద..**
- **భోగి మంటతో ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు.**
- **పట్నం నుంచి పల్లెకు చేరిన ప్రజలు..**
- **సాంప్రదాయ వస్త్రాల్లో యువతీ యువకులు సందడి...**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14వైరా ( అక్షరం న్యూస్)

వైరా మండలంలో పండగ కళతోపల్లెలు కళకళలాడుతున్నాయి రంగురంగుల ముగ్గులు వాకిట్లో గొబ్బిళ్ళు కోడిపందాలు హరిదాసుల కీర్తనలు గాలిపటాలు దూడూ బసవన్నల ఆటల పాటలతో గ్రామాల్లో ఉత్సవ వాతావరణ సంతరించుకున్నాయి. ఇంటింటి అరిసెలు శకినాలు బూరెలు, గారెలు మురుకులు వంటి సాంప్రదాయ పిండి వంటకాలు కుంకుమలు వెదజల్లాయి. మూడు రోజులు సంక్రాంతి పండగలో భాగంగా భోగి పండుగ బుధవారం జరుపుకున్నారు. జనవరి 15న మకర సంక్రాంతి 16వ తారీకు కనుమ పండుగ ఘనంగా నిర్వహించనున్నారు. భోగి పండుగ రోజు ఉదయం భోగి మంటలతో పండుగ ప్రారంభమైంది. పండుగలకు తోడు మరో రెండు రోజులు అదనపు సెలవులు రావడంతో పట్టణాల్లో నివసించేవారు విద్యార్థులు ఉద్యోగాలు వ్యాపారల కోసం ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సమేతంగా పల్లెలకు చేరుకున్నారు. సంక్రాంతి వ్యవసాయదారిత పండుగ కావడంతో ఈ సమయంలో పొలాల నుంచి వచ్చిన ధాన్యం ఇంటికి చేరుతుంది చేతికి వచ్చిన పంటను చూసి రైతులు ఆనందంతో చిరునవ్వులు చిందించారు. కొత్త బియ్యంతో నేరుగా అన్నం వండకుండా బెల్లం కలిపిన పరమాన్నం అప్పాలు అరిసెలు శకినాలు వంటి పిండి వంటలు తయారు చేయడం సాంప్రదాయం కొత్త బియ్యంతో పొంగలి చేసే నైవేద్యం సమర్పించారు. సంక్రాంతి పండుగలు నువ్వులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది నువ్వులు శరీరానికి వేడి కలిగించే గుణం కలిగి ఉండటంతో ఈ కాలానికి అనుకూలమైన ఆహారంగా భావిస్తారు. మారుతున్న కాలానికి తగ్గట్టు నిత్యజీవితంలో పనులుతో బిజీగా ఉండే ప్రజలకు సంక్రాంతి పండుగ ప్రశాంతత న అందిస్తుంది ఆడపడుచులు కొత్త అల్లుళ్లు కొత్తగా పెళ్లి అయిన దంపతులు పల్లెలకు చేరడంతో కుటుంబాలు ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. ముగ్గుల పోటీలు ఆటపాటలు సాంప్రదాయ వస్త్రధారణతో యువతీ యువకులు సంక్రాంతి సంబరాలను అంబురాన్ని అంటే లాగా జరుపుకుంటున్నారు లంగా వోణీలు అమ్మాయిల అందాలతో ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకంగా నిలిచింది.



## మాజీ మావోయిస్టు నేత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న మాజీ ఎంపీపీ



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 14/ అక్షరం న్యూస్:

మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు రాష్ట్ర నాయకుడు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ 28 సంవత్సరాలుగా మావోయిస్టు పార్టీలో పనిచేసి హైదరాబాదులో పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయి తన సొంత గ్రామానికి వచ్చిన సందర్భంగా రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ అతని భార్య అడ్లూరి ఈశ్వరి అలియాస్ రాంకో తో కలిసి మాట్లాడి తన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వారితో పాటు మండల అధ్యక్షుడు గాజనవేణ సదయ్య, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, మాజీ జడ్పిటిసి లంక సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, సర్పంచ్ పురుషోత్తం భాగ్య రవి, గీస రాజయ్య, కాసగోని కొమురెల్లి, శ్రీపతి మల్లేష్, మేడుదుల కుమార్, పురుషోత్తం సురేష్, చిక్కుల రాములు, తదితరులు పాల్గొన్నారు

## ఆప్రజాస్వామికంగా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం తగదు

- **తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్**



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 14 అక్షరం న్యూస్;

పెద్దపల్లి, ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా, ఆప్రజాస్వామికంగా రిపోర్ట్‌లను అరెస్ట్ చేయడం తగదని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. సిట్ పోలీసులు ఎన్‌టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, రమేష్‌లను అరెస్టు చేయడాన్ని ఖండించారు. తప్పుడు వార్తలు రాసినా, ప్రసారం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని, కానీ ఇలా నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు దేశ ద్రోహులు కాదని, పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యువత క్రీడల్లో రాణించాలి

- **ఎస్ఐ దూది మెట్ల నరేష్**



జనగామ జిల్లా/రఘునాథ పల్లి /( అక్షరం న్యూస్), జనవరి 14:

యువత క్రీడల్లో రాణించాలని రఘునాథపల్లి ఎస్సై డి నరేష్ అన్నారు బుధవారం మండలంలోనివెల్ది గ్రామంలో వెల్ది కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ నరేష్ ఫైనల్ కబడ్డీ క్రీడను ప్రారంభించి ప్రారంభించి మాట్లాడుతూ"క్రీడలు యువతకు క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయని, గ్రామీణ యువత ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి మార్గంలో నడవాలని, క్రీడలే యువత భవిష్యత్తుకు పునాది" అని అన్నారు వెల్ది గ్రామం క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణం అని అన్నారు అందరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు మొదటి బహుమతి రఘునాథపల్లి, రెండవ బహుమతి మండల గూడెం,మూడవ బహుమతి కోమల్ల నాలుగవ బహుమతి వెల్ది గ్రామాలకు ఆయా జట్లకు ట్రోఫీతో పాటు నగదు అందజేశారుఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎడ్ల బాలరాజు, వార్డు సభ్యులు యూత్ సభ్యులు, గ్రామ యువకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



## డ్రోన్ కెమెరాల సహాయంతో కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14( అక్షరం న్యూస్)

ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ ఆదేశాల మేరకు కోడి పందేల పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, డ్రోన్ల సహాయం తో కోడి పందేలు జరుగుతున్న స్థావరాలను గుర్తించడంలో ఖమ్మం జిల్లా పోలీసులు నిమగ్నమయ్యారు.సత్తుపల్లి సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్ల నిఘా బృందాలు దాడులు నిర్వహించి కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమయంలో నిషేధిత జూద కార్యకలాపాలను అరికట్టడానికి, నిఘా పెంచి, నిందితులను పట్టుకోవడానికిడ్రోన్ కెమెరాలను ఉపయోగించి కోడి పందేలను పర్యవేక్షిస్తున్నారు, పోలీసులు డ్రోన్ కెమెరాలను ఎగురవేసి, కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాలను, జనసమూహాలను, పందేల రాయుళ్లను గుర్తించడం సులభమవుతోందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీహరి తెలిపారు.చట్టాన్ని అమలు చేయడం: కోడి పందేలు, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడటం పోలీసుల లక్ష్యంగా డ్రోన్ల ద్వారా సమాచారం సేకరించి, దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు.నిషేధిత కార్యకలాపాలలో పట్టుబడిన వారిపై చర్యలు తీసుకోవడం,కోడి పందేలకు స్థలాలు కేటాయించిన వారిపై కూడా చర్యలు తీసుకోవడం. సంక్షిప్తంగా, డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందాల నిఘా, నియంత్రణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారు.

## ఆక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లు సీజ్...



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )జనవరి 14:

మండలంలోని గోవర్ధనగిరి గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఆక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లతో పాటు ఎక్స్కవేటర్ ను గ్రామ పాలన అధికారి, పోలీసులు బుధవారం సీజ్ చేశారు. గోవర్ధనగిరి గ్రామ శివారు వేణుగోపాలస్వామి గుట్ట వద్ద సర్వే నెంబరు 228 భూమిలోని మట్టిని ఎలాంటి అనువతులు లేకుండా ఆక్రమంగా తరలిస్తున్న రాఘవపూర్ గ్రామానికి చెందిన కందుల కరుణాకర్, కందుల వేణు, కొత్తూరి రాజుకు చెందిన మట్టి లోడుతో ఉన్న రెండు టిప్పర్లతో పాటు ఎక్స్కవేటర్(జేసిబి)ని గోవర్ధనగిరి గ్రామ పాలన అధికారి పాదారాజు విశ్వేశ్వర్ రావు, పోలీసులు సీజ్ చేశారు. గ్రామ పాలన అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కి సన్మానం

- శాల్వాతో ఘనంగా సత్కరించిన శివరామకృష్ణ



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 14/ అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఇటీవల స్వామి వివేకానంద స్ఫూర్తి పురస్కార అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోన్నాయిటెంకం శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి మాదాసి సతీష్, ఏఎంసీ డైరెక్టర్లు ఎనగంటి రవి, చలిగంటి రామచంద్రం, వార్డ్ మెంబర్లు, తాంద్ర రాజేష్, దుస్స సదయ్య, పందిళ్ళ ఉపసర్పంచ్ ధర్మల రవి, డీలర్ సురేష్, సోన్నాయి టెంకం వంశీకృష్ణ ,తాంద్ర గోవర్ధన్, తాంద్ర రాకేష్, కొంతం మహేందర్, ఆది, నక్కలగిరి, తదితరులు ఉన్నారు.

## వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కడియం కావ్య సంక్రాంతి శుభాకాంక్షలు



జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) జనవరి 14

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలను పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసంక్రాంతి పండుగ అనేది భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. రైతులు ఏడాది పొడవునా చేసిన కష్టానికి ఫలితంగా వచ్చే పంటల ఆనందాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అందరూ కలిసి పంచుకునే పర్వదినమే సంక్రాంతి అని అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు గ్రామీణ జీవన శైలిని, ఐక్యతను, పరస్పర సహకారాన్ని గుర్తు చేస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా రైతుల జీవితాల్లో ఈ పండుగ కొత్త ఆశలు, నూతన ఉత్సాహాన్ని నింపుతుందని, మంచి దిగుబడులతో రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగుతూ సమాజాభివృద్ధికి తోడ్పడాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీ ఆకాంక్షించారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో జీవించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, పండుగ స్ఫూర్తితో పరస్పర ప్రేమాభిమానాలు మరింత బలపడాలని తెలిపారు.ఈ శుభసందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు ఆమెతెలిపారు

## శ్రీనగర్ కాలనీలో భోగి మంటలు...




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 (అక్షరం న్యూస్)

ఖమ్మం శ్రీనగర్ కాలనీ 12వ లైన్ లో మాజీ ఏసిపి గణేష్ ఆధ్వర్యంలో భోగి పండుగ సందర్భంగా భోగిమంటలను వెలిగించి ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఏసిపి గణేష్ వారి కుటుంబ సభ్యులు, మాజీ ఏనుకూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరాకుల సైదయ్య కుటుంబ సభ్యులు, నర్సిరెడ్డి వారి కుటుంబ సభ్యులు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పుల్లారావు కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతంలోని నివాసులు పాల్గొన్నారు..

## ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి ..

- 25న బహిరంగ సభకు మహిళలు కదిలి రావాలి..
- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 వైరా (అక్షరం న్యూస్)

హైదరాబాద్ లో జరిగే ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా జనవరి 25న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు భారీగ తరలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని రెచర్ల బజార్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ నాయకురాలు మాడపాటి సుజాత ఐద్వా జెండాను ఎగురవేశారు. అనంతరం సభలో గుడిమెట్ల రజిత మాట్లాడుతూ మహిళపై జరుగుతున్న లైంగిక దాడులు, వివక్షతకు వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం ఐద్వా పోరాడుతుందని అన్నారు. కెంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జనవరి 25న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే బహిరంగ సభకు మహిళలు ఐద్వా చీర ధరించి భారీగా తరలివచ్చి ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కంసాని మల్లికాంబ, కట్ల ఆశ, మాడపాటి రమ, పువ్వాడ సరోజిని, గూడపాటి శ్రీజ, గూడపాటి మయూక, దర్గాబి, రేచర్ల రాణి, కొమరనేని భానుమతి, పొడపాటి లక్ష్మి, ఐలూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్టిపిఎస్ రామగుండంలో బొగ్గు దొంగతనం ప్రయత్నం భగ్నం

- సిఐఎస్ఎఫ్ అప్రమత్తతతో వాహనం స్వాధీనం






జ్యోతి నగర్ ఎన్టిపిసి జనవరి 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

సిఐఎస్ఎఫ్ యూనిట్, ఆర్ఎస్టిపిఎస్ రామగుండం పరిధిలో బొగ్గు దొంగతనానికి దుండగులు చేసిన ప్రయత్నాన్ని కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం అడ్డుకుంది. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి 12.10 గంటల సమయంలో లక్ష్మీపురం సమీపంలో చోటుచేసుకుంది. సింగరేణి బొగ్గు గనుల నుంచి సరఫరా అయ్యే బొగ్గురైల్వే వ్యాగన్ల నుంచి కొంతమంది దుండగులు బొగ్గును దొంగిలిస్తున్నారని సిఐఎస్ఎఫ్ ఇంటెలిజెన్స్ విభాగానికి సమాచారం అందింది. ఈ సమాచారాన్ని వెంటనే ఎన్టిపిసి రామగుండం యూనిట్ కమాండర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్కు తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే ఆయన తక్షణ స్పందన బృందం మరియు పర్యవేక్షణ బృందంతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు.సిబ్బంది అక్కడికి చేరుకునే సరికి దుండగులు బొగ్గును ఒక వాహనంలోకి లోడ్ చేస్తూ కనిపించారు. సిఐఎస్ఎఫ్ బృందాన్ని గమనించిన దుండగులు చీకటిని ఆసరాగా చేసుకుని అక్కడి నుంచి పరారయ్యారు. వారు బొగ్గుతో నిండిన సరుకు వాహనాన్ని సంఘటనా స్థలంలోనే వదిలి వెళ్లారు.వదిలివేసిన అశోక్ లేలాండ్ సరుకు వాహనం (నమోదు సంఖ్య టూ 02 ఖదీ 6338)తో పాటు స్వాధీనం చేసుకున్న బొగ్గును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఎన్టిపిసి పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.


## ముఖ్యమంత్రి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు..

- 18న జిల్లాకు రేవంత్ రెడ్డి రాక..
- ఏర్పాట్లను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్
- డాక్టర్ శ్రీజ, సీపీ సునీల్ దత్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 (అక్షరం న్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి పరిధిలో జరగనున్న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల ప్రాంతాలను వారు సందర్శించారు.ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సింగ్ కళాశాల సమీపంలో హెలీప్యాడ్ను డీజీసీఏ ప్రమాణాల మేరకు సిద్ధం చేయాలని, అక్కడ అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సీఎం కాన్వాయ్ కోసం అత్యుత్తమ వాహనాలను ఎంపిక చేయాలని, ప్రొటోకాల్ ప్రకారం ప్రత్యేక వైద్య బృందం, 108 వాహనాన్ని వెంట ఉంచాలని స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి వివరించేందుకు శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లాలో పటిష్టమైన భద్రతా వలయాన్ని ఏర్పాటు చేయాలని సీపీ సునీల్ దత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఏ.శ్రీనివాస రెడ్డితో పాటు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## గంటల వెంకటాచారి, తూమిటి కృష్ణ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘ క్యాలండర్ ఆవిష్కరణ...



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి /14 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల కుర్నవల్లి గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కోశాధికారి గంటల వెంకటాచారి, యూనిట్ అధ్యక్షులు తూమిటి కృష్ణ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. మండల కుర్నవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల, విశ్వబ్రాహ్మణ నాయకుల ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అందరూ ఐక్యమత్తంగా కలిసిమెలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి విశ్వబ్రాహ్మణులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోగి పండ్లు వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన... తల్లాడ మాజీ విడిసి చైర్మన్‌దగ్గుల.శ్రీనివాస రెడ్డి దంపతులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మాజీ గ్రామ పంచాయతీ విడిసి చైర్మన్ దగ్గుల. శ్రీనివాస రెడ్డి దంపతులు బోగి పండుగ సందర్భంగా వారి నివాసం లో మనవడు మనవరాళ్ల కి బోగి పండ్లు పోసి శ్రీకర్ రెడ్డి, మైహిత రెడ్డి లను చిన్నారులను ఆశీర్వదించారు. కుమారుడు ఉమేష్ రెడ్డి సింధు దంపతుల కుమార్తె , పుల్లారెడ్డి సౌమ్య రెడ్డి దంపతుల కుమారుడు లకు బోగి పండ్లు పోసి తాతయ్య నాయనమ్మ, శ్రీనివాసరెడ్డి లలిత కుమారి దంపతులు కోడళ్లను, మనవడు మనవ రాళ్ళను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దగ్గుల. నర్సిరెడ్డి, అప్పిరెడ్డి, శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వైరా క్రాంతి కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు..




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 వైరా (అక్షరం న్యూస్)

వైరా స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలైన శ్రీ క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థుల కు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని మహిళలు వేసే ముగ్గులు భారతదేశ ఔన్నత్యాన్ని సంస్కృతిని సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, వాటికి కుల మత వర్ణ వర్గ బేధం ఉండదని అలా నిర్వహించుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పేర్కొంటూ విద్యార్థులను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఎన్ ఎస్ ఎస్ పీఓ లింగారావు ప్రిన్సిపల్ కృష్ణారావు, నాగలక్ష్మి, మజీద్, వేణు, అధ్యాపకులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మద్యం మత్తులో పురుగుల మందు తాగి రైతు కూలీ ఆత్మహత్య

- **చందపల్లి గ్రామంలో విషాద ఘటన -- వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి**



పెద్దపల్లి, రూరల్ జనవరి 8 అక్షరం న్యూస్;

చందపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పొలం లక్ష్మణ్ (44), తండ్రి రాజేశం, మద్యం సేవకు బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దపల్లి పట్టణ పరిధిలో చోటుచేసుకుంది. గత మూడు సంవత్సరాలుగా మద్యానికి అలవాటు పడిన లక్ష్మణ్ కుటుంబ సభ్యులు ఎంతగా హెచ్చరించినా తన ప్రవృత్తిని మార్చుకోకుండా రోజూ మద్యం సేవించేవాడని పోలీసులు తెలిపారు.తేది 07-01-2026 న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో పెద్దపల్లి డివైడర్ వద్ద పురుగుల మందు తాగిన లక్ష్మణ్, తనకు బ్రతకాలని లేదని కూతురికి ఫోన్ ద్వారా తెలిపాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే అక్కడికి చేరుకుని అతడిని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లారు.వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం సుమారు 6 గంటల సమయంలో లక్ష్మణ్ మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి భార్య పొలం అంజలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి ఒక కూతురు, ఒక కుమారుడు సంతానం ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ప్రణవ్...

- ప్రజా ప్రభుత్వంలో అందరికి ఆమోదయోగ్యంగా నిధుల విడుదల..
- గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి.
- నియోజక వర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు..



కరీంనగర్/హుజురాబాద్/జనవరి 14/అక్షరం న్యూస్:

సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్. ఈ సందర్భంగా ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతాయని అంతేకాకుండా ఎన్నికల ముందు చెప్పినట్టుగా ఎన్నికల తర్వాత గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధి విషయంలో కూడా రాజీపడకుండా నిధులు కేటాయిస్తూ ముందుకు వెళ్తున్నామని ఇటీవలే సన్నవడ్లు పండించిన ప్రతి రైతు ఖాతాలో 500 బోనస్ చెల్లించామని ఇప్పుడు ఈ నిధులు చెల్లించామని అన్నారు.అలాగే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో సమావేశం...



కరీంనగర్/జమ్మికుంట/జనవరి 14/అక్షరం న్యూస్ :

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ స్టేషన్ ల డ్రాఫ్ట్ పబ్లికేషన్ పై పలు పార్టీల నాయకులతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ లలో ఫిర్యాదుల మేరకు మరొక్కసారి పునః పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు. పార్టీల నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చిన పోలింగ్ స్టేషన్ ల సమస్యలను ఆయన విశదీకరించి, దానిపై రెండు, మూడు రోజుల్లో పోలింగ్ స్టేషన్ లను పరిశీలించనైనది అని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ వాణి లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి ఆధ్వర్యంలోకుర్నవల్లి సర్పంచ్ ఉపసర్పంచ్ కు ఘనంగా సన్మానం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ జనవరి14 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘ మండల కోశాధికారి గంటల వెంకటాచారి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, అభినందన సభ ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కుర్నవల్లి గ్రామ సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఇనుపనూరి సుహాసి ని బ్రాహ్మణుల సంఘం మండల కోశాధికారి గంటల వెంకటాచారి ప్రత్యేకంగా, శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి వెంకట కోటారెడ్డి, శివారెడ్డి, ఎక్కిరాల పాపులు, ఇనుపనూరి వీరస్వామి, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంకణాల రాజిరెడ్డి ని కలిసిన మాజీ జెడ్పిటిసి వంగళ



కాల్వ శ్రీరాంపూర్/జనవరి 14/అక్షరం న్యూస్:

మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్ స్వగ్రామమైన కిష్టంపేట గ్రామంలో రాజిరెడ్డి చేరుకున్నందున బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతిరెడ్డి రాజిరెడ్డి ని కలిశారు ఈ సందర్భంగా రాజిరెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్నారు వారి కుటుంబ సభ్యులకు జనజీవన స్రవంతిలో కలిసిన సందర్భంగా స్వీట్ పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు వారి తల్లి ఆనందాన్ని చూసి తల్లి ప్రేమను ఎంతో గొప్పగా తాను నేను వచ్చి మా తల్లి గారిని చూసినందుకు ఎంతో గొప్పగా ఆనందపడుతున్నాను అని రాజిరెడ్డి తెలపడం జరిగిందని మాజీ జెడ్పిటిసి వంగళ తిరుపతి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సంబరాల్లో మహిళా శక్తి

- **శాంతినగర్‌లో మహిళలకు ఆటల పోటీలు**



రాజన్న సిరిసిల్ల జనవరి- 14 (అక్షరం న్యూస్):

సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా శాంతినగర్‌లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు "పోకల భవాని" ఆధ్వర్యంలో మహిళలకు కబడ్డీ పోటీలు కోకో, వీల్ చైర్ ఇంకా పలురకాల పోటీలు మహిళలతో పాటు యువతులకు ఉత్సాహంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ హాజరై, పోటీలను ప్రారంభించి విజేతలకు బహుమతులు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ "సంక్రాంతి లాంటి పండుగలు మన సంస్కృతితో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని గుర్తు చేస్తాయి. మహిళలు క్రీడల్లో ముందుకు రావడం ఆనందకరం. శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మహిళా మోర్చా బిజెపి నాయకులు పోకల భవాని మాట్లాడుతూ"మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే మా లక్ష్యం. కబడ్డీ వంటి క్రీడల ద్వారా మహిళలకు శక్తి, ఐక్యత, నాయకత్వ గుణాలు పెరుగుతాయని,భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

# వెంగన్నపేటలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





- **క్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు-- 2026 ట్రోఫీ విజయవంతం ..**
- **పార్టీలకు అతీతంగా కొనసాగిన ఆటల పోటీలు..**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల వెంగన్నపేట గ్రామంలో సంక్రాంతి సందర్భంగా క్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు - 2026 ట్రోఫీలో భాగంగా కబడ్డీ వాలీబాల్ పోటీలు జరిగాయి. వెంగన్నపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలు క్రీడలతో యువతలలో సంబరాలు అంబరాన్నంటాయి. యు పి ఎస్ వెంగన్న పేట స్కూల్ నందు గ్రామపంచాయతీ ప్రజలు మొత్తం ఓ దగ్గర ఉండి పండగ వాతావరణం లో వీక్షించారు. ఊరు పెద్దలు, ఊరి ప్రభుత్వ ఉద్యోగులు, ప్రవేట్ ఉద్యోగులు మహిళలు, యువకులు, పిల్లలు అందరూ ఒక దగ్గర కూడి ప్రేమగా ఆప్యాయతంగా పలకరించుకుంటూ కన్నుల పండుగగా ఆటల పోటీలు జరిగాయి. ఇంతటి గొప్ప కార్యానికి స్పాన్సర్ చేసిన కళ్యాణపు సత్యనారాయణ భద్రమ్మ మరియు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు ఊరికి చేసిన మంచి పనుల గురించి మాట్లాడుకోవడం జరిగినది. సహాయ దృక్పథం కలిగిన మంచి వ్యక్తిని మనం కోల్పోయాము అని విచారణ వ్యక్తపరిచారు. ఈ ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన వారు కబడ్డీ మొదటి బహుమతి బానోత్ కేశవరావు టీం, కబడ్డీ రెండోవ బహుమతి బోడ నాగరాజ్ టీం, వాలీబాల్ మొదటి బహుమతి భూక్య నవీన్ టీం ,వాలీబాల్ రెండవ బహుమతి పాలకుర్తి వివేక్ టీం బహుమతులు తీసుకున్నారు. కబాడీ పోటీలో ఉత్తమ ప్రతిభను ఘనపరిచిన వారికి బెస్ట్ రైడర్ బానోత్ కేశవరావు బెస్ట్ డిఫెండర్ గా భూక్య నాగేశ్వరరావు లకు దాసరి రవి బహుమతులు తొ పాటు నగదు ను ఇచ్చారు. పి ఈ టి పీ టీ లకు సన్మానించి వారికి బహుమతులు ఇచ్చారు. వెంకటరమణ తండా యువతకు క్రీ" శే" కళ్యాణపు సాంబశివరావు జ్ఞాపకార్ధంగా వాలిబాల్ , నెట్ ఇవ్వడం జరిగింది. వెంగన్నపేట యువతకు క్రీ" శే" దొడ్డ నరసింహారావు జ్ఞాపకార్ధంగా వాలిబాల్, నెట్ అందజేశారు.వెంగన్నపేట గ్రామపంచాయతీలో ఎటువంటి పార్టీ విభేదాలు లేకుండా ఊరి పెద్దలు, పార్టీల నాయకులు, ప్రజలు, యువత మరియు దీనికి సహకరించిన పాలకుర్తి భాస్కర్, ఎక్కిరాల నాగేశ్వరరావు, భూక్య బాలకృష్ణ వీరందరికీ కళ్యాణపు శ్రీనివాసరావు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనుమోలు బుద్ధిసాగర్, దీవెల రామకృష్ణ, అనుమోలు నాగేశ్వరరావు, అనుమోలు సత్యనారాయణ, అనుమోలు వెంకటేశ్వరరావు, రమేష్, దూదిపాళ్ల శ్రీనివాసరావు, లగడపాటి మాధవరావు, దొడ్డపనేని వెంకటేశ్వర్లు, తొండపు తొలసయ్య, మారంపూడి సూరయ్య, పగడాల ప్రసాదు, గుండ్ల శ్రీనివాసరావు, దాసరి రవి, వడ్డె వీరయ్య, పుసులూరి రామారావు, సెక్రటరీ నవీన్, గ్రామ సర్పంచ్ భూక్య మౌనిక బాలకృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ బోడా శ్రీను, వార్డ్ మెంబర్ నారపోగు సుందర్ రావు, పి ఈ టి. గొల్లమందల చలపతిరావు, పి డి పాలకుర్తి చంద్రకళ, పి ఈ టి నాగేశ్వరరావు , ఎక్కిరాల రమేష్,బుక్య కోటేశ్వరావు, సోంబత్తిని వెంకటేశ్వరరావు, ఎక్కిరాల, వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీను, ప్రజలు యువత పాల్గొన్నారు.

# జర్నలిస్టులను అరెస్టు చేయడం అన్యాయం...

- **టి డబ్ల్యూజేఫ్ రాష్ట్ర కోకన్వీనర్ కే బాపురావు**
- **అక్రమ అరెస్టులను ఖండించిన టీడబ్ల్యూజేఫ్**

కరీంనగర్/హుజురాబాద్/జనవరి 14/అక్షరం న్యూస్:

ఎన్టీవీ మీడియాలో ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై ప్రసారమైన కథనంపై ఎటువంటి విచారణ చేయకుండా, ముందస్తు నోటీసు ఇవ్వకుండా సిట్ పోలీసులు ఓ ముగ్గురు సీనియర్ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ఎన్టీవీలో వచ్చిన కథనానికి జర్నలిస్టులు దొంతు రమేశ్, పరిపూర్ణ చారి, సుధీర్ లను బాధ్యులను చేస్తూ 'సిట్ట పోలీసులు ముందస్తునోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టు చేయడం దారుణమని ఫెడరేషన్ రాష్ట్ర కో కన్వీనర్ కుడుతాడి బాపురావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే కథనాలకు ఆ సంస్థ ఎడిటర్, బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో పాటు సంస్థ యాజమాన్యం బాధ్యత వహించాల్సి ఉంటుందని, కానీ ఆ సంస్థలో పని చేసే జర్నలిస్టులను, ఇతర ఉద్యోగులను



బాధ్యులను చేసి అరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తమది ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...తన ప్రభుత్వంలోని అధికారులు అనుసరిస్తున్న విధానంపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిజంలో మూడు దశాబ్ధాలుగా పని చేస్తున్న ఈ ముగ్గురు జర్నలిస్టులపై కేసులు నమోదు చేయటం వెనుక కుట్ర ఉన్నట్లు కనిపిస్తోందని, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే సదరు జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలోనూ ముందుండి పోరాటం చేశారని తెలిపారు. జర్నలిజం వృత్తిలో అనేక మంది జర్నలిస్టులు బహుజన వర్గాలకు చెందినవారని, సరైన వేతనాలు లేకపోయినా...వృత్తి పట్ల ఆసక్తితో యాజమాన్యాలు చెప్పినట్లు పని చేయాల్సివస్తుందని అన్నారు. బలహీనవర్గానికి చెందిన ఈ ముగ్గురు జర్నలిస్టులను సిట్ అధికారులు అరెస్టు చేయటాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని బాపురావు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, సిట్ పర్యవేక్షణాధికారి సజ్జనార్ కు విజ్ఞప్తి చేశారు. బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోకుండా అమాయక జర్నలిస్టులను అరెస్టు చేయడం సరైందికాదని, ఈ అక్రమ అరెస్టులు ఇతర జర్నలిస్టులను భయపెట్టేందుకు చేస్తున్న చర్యలని అన్నారు.

## తల్లాడ లో భోగి మంటలతో సందడి చేసిన యువత...

- **మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భద్రరాజు**
- **ఇంటా ఘనంగా సంక్రాంతి సంబరాలు..**




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ లో మాజీ ఏఎంసి చైర్మన్ ధూపాటి భద్ర రాజు మండల ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దేధిప్యమనంగా వెలిగే భోగి మంటలు మీకు మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా ఆకంక్షించారు.వారి ఇంటి వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో గడిపారు గంగిరెద్దుతో బసవన్నలు కొద్ది సేపు పండుగ పూట ఆడించారు. ఈ పండుగ వేళ ప్రతి ఒక్కరికి మంచిగా కలిసి రావాలని రైతులకు పండి పంటలతో కొత్త సంవత్సరం లో పంటలు మంచిగా పండాలని కొరుకున్నారు.



## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన వైరా మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ భానోత్ చంద్రవతి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 వైరా (అక్షరం న్యూస్)

వైరా : సంక్రాంతి పర్వదినాన ప్రతి ఒక్క కుటుంబంలో ఆనంద డోలికలు వర్ధిల్లాలని వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ బానోత్ చంద్రవతి అన్నారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం హనుమాన్ బజార్ లో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వైరా మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ భాను చంద్రావతి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని అందరికీ దేవదేవుడు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి రవికుమార్ మందరపు శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.





## ఉమర్ సాహెబ్, మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్థం...నిరుపేదలకు100 దుప్పట్లు పంపిణీ...

- **గ్రామ సర్పంచ్, ఉపసర్పంచులను సన్మానించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు...**




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ జనవరి /14 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ రామాలయం గుడి నందు మస్తాన్ అండ్ బ్రదర్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులైన ఉమర్ సాహెబ్-- మహమ్మద్ హుస్సేన్ ల జ్ఞాపకార్ధకంగా నిరుపేదలైన ప్రజలకు 100 దుప్పట్లు పంపిణీ చేశారు. దుప్పట్లు పంపిణీ చేసిన మస్తాన్ అండ్ బ్రదర్స్ కి గ్రామ ప్రజల ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం సర్పంచ్ ఎక్కిరాల శేషమ్మ, ఉప సర్పంచ్ ఇనపనూరి సుహాసి ని ప్రత్యేకంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐలూరి కోటారెడ్డి (బాబు) మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల వెంకటాచారి , ఎస్.కె మస్తాన్, ఎస్.కె మదర్ సాహెబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, వృద్ధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ హాస్పిటల్ సౌజన్యంతో సంక్రాంతి ముగ్గుల బహుమతులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 14 : మండలంలోనిమండెల గూడెం గ్రామం లోఆయుష్మాన్ జనగామహాస్పిటల్ సౌజన్యంతో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు బుధవారం అందజేశారు ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి గ్రామ సర్పంచ్ దేగల రాజశేఖర్ అధ్యక్షత వహించగా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆయుష్మాన్ హాస్పిటల్ డాక్టర్ కర్నల్ బిక్షపతి రుద్రరాజు మాట్లాడుతూ పల్లె సంస్కృతి మర్చిపోకుండా ప్రతి ఒక్కరు సమాజంలో భాగస్వాములు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ హాస్పిటల్ ఎండి జైన రమేష్ డైరెక్టర్ లాయర్ బద్రీనాథ్ అదేవిధంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కట్ల సదానందం ముదిరాజ్,గ్రామ ఉప సర్పంచ్ బోనాశి కొమురయ్య వార్డు మెంబర్లు , గ్రామ మహిళలు , పెద్దలు పాల్గొని విజేతలుగా గెలిచిన వారికి బహుమతులు అందించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలగవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు పోటీలు..

- **ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన...**
- **మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటిక కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ భూక్యా కాళోజీ**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జనవరి 14 తల్లాడ (అక్షరం న్యూస్)


తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో తెలగవరం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీ కార్యక్రమానికి న్యాయ నిర్ణయితగా విచ్చేసిన తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కటికి. కృష్ణవేణి ని శాలువాతో సత్కరించి సంక్రాంతి పండుగ తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం:-ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా గెలిచిన ఆడపడుచులకు తల్లాడ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కటికి కృష్ణవేణి,తెలగవరం గ్రామ సర్పంచ్ భూక్యా కాళోజీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదగా విజేతలకు బహుమతులను అందించారు . ఈ కార్యక్రమంలో తెలగవరం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉప సర్పంచ్ సిలివేరు నరసింహారావు, తూము నరసింహారావు, తూము అనంతరావు, తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో టీఆర్‌పి పార్టీ కత్తెరతో గట్టి పోటీ నేతలు



జగిత్యాల జిల్లా/ మెట్ పల్లి/ జనవరి 14/ అక్షరం న్యూస్ – : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పి) కత్తెర గుర్తుతో గట్టి పోటీనిస్తుందని పార్టీ జిల్లా నేతలు స్పష్టం చేశారు. జగిత్యాల పట్టణంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత మాట్లాడారు. ఈ సమావేశం తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి మాధం రజినికుమార్, రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలోపేతానికి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తీన్మార్ మల్లన్న ఉప్పెనలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రావులు, రెడ్డిల ఆధిపత్య రాజకీయాలపై ప్రజలు స్థానిక ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పడానికి మూల కారణం తీన్మార్ మల్లన్నే అని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుతో ప్రజల ముందుకు వెళ్లి గట్టి పోటీ ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ అభ్యర్థులను ప్రకటిస్తున్నామని, ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చే వారికి టీఆర్‌పి పార్టీ తరఫున బీ–ఫాం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 50 వార్డులు, ధర్మపురి మున్సిపల్‌లో 12 వార్డులు, కోరుట్ల మున్సిపల్‌లో 33 వార్డులు, మెట్‌పల్లి మున్సిపల్‌లో 26 వార్డులు, రాయికల్ మున్సిపల్‌లో 12 వార్డులకు అభ్యర్థులను బరిలోకి దింపి తీన్మార్ మల్లన్న సారథ్యంలో టీఆర్‌పి పార్టీ విజయదుందుబి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా అధ్యక్షులు సాయిని పాపన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జోరిగే రజిత లను సంప్రదించాలని సూచించారు. జగిత్యాల జిల్లా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుల ఆదేశాలతోనే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, చిచ్చులు పెట్టే ధోరణిని మానుకోవాలని కొందరిని ఉద్దేశించి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు గుడ్ల తిరుపతి, పట్టణ అధ్యక్షులు కొలగాని శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్, పన్నీరు వేణుగోపాల్, తిరునాగరి నర్సయ్య, పలాగని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రంగ వల్లులు ఆడ బిడ్డల కళారూపాలు





– పోటీలో గెలుపు ఓటములు సహజం ఎంఎల్‌ఏ.

– బహుమతులు ప్రధానం చేసిన ఎంఎల్‌ఏ కూనంనేని.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 14/ అక్షరం న్యూస్ – : చక్కగా చూడముచ్చటి రంగులతో వేసిన ఈ ముగ్గులు ఆడ బిడ్డల కళారూపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయం రోడ్, 7 నెంబర్ బజార్, పంజాబ్ గడ్డ ఏరియాల్లో సిపిఐ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో విజేతలుగా నిలిచిన వారికి కూనంనేని బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ ముగ్గుల పోటీలో గెలుపు ఓటములు సహజమని, ముగ్గుల వేసిన ప్రతీ ఒక్కరికీ బహుమతులు రావడం సాధ్యం కాదని, ముగ్గులో ఉన్న కళారూపాన్ని, రంగుల అమరిక, పండుగ శోభ ఉట్టి పడేలా వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయిస్తారని చెప్పారు. బహుమతులు సాధించిన వారు మరింత కళాశోభితంగా ముగ్గులు వేసి ప్రతిభకు వదను పెట్టుకోవాలని, బహుమతులు రాని వారు కొత్త మెలుకులు నేర్చుకుని రాబోయే రోజుల్లో బహుమతులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. సంక్రాంతి పండుగ రైతులు, రైతు కూలీల వండుగని, శ్రమకి తగిన ఫలితం ఇళ్లకు చేరిన వేళ ఆనందోత్సాహాల నడుమ చేసుకునే ముచ్చటైన వేడుకని చెప్పారు. మారుతున్న కాలంలో ముగ్గులు వేయడం, కల్లాపులు చల్లడం, ఇల్లు అలకడం వంటివి తగ్గిపోయాయని, ఎక్కడ చూసినా ఫ్లోరింగ్, టైల్స్ కనిపిస్తున్నాయని చెప్పారు. ముగ్గులు వేయడం, అలకడం వంటివి చేయడం ద్వారా శాస్త్రోక్తమైన లాభాలు ఉంటాయని, శరీరంలోని నాడుల కదలికలు జరగడం ద్వారా ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. ఇలాంటి పర్వదినాల సందర్భంగా అయినా ముగ్గులు పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని, రాబోయే రోజుల్లో మరింత ఉజ్వల భవిష్యత్తో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సుమారు 300 మంది వరకు పాల్గొన్న ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడంతో పాటు కన్సోలేషన్ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, న్యాయనిర్ణేతగా మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, లక్ష్మీ, కైసర్, షాహిన్, జోసఫ్‌పాల్గొన్నారు.

# సమస్యలపై పోరాటం వాటి పరిష్కారమే సిపిఐ ధ్యేయం





- వందేళ్ల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు.
- సిపిఐ శత వసంత ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేయండి..
- ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ.
- మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.
- ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / జనవరి 14 / అక్షరం న్యూస్ – :

సిపిఐ శత వసంతాల సాక్షిగా సమస్యలపై పోరాటం, వాటి పరిష్కారమే ధ్యేయంగా మరో వందేళ్లు కూడా ముందుకుసాగుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ కార్యదర్శులు, పట్టణ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, మాజీ కౌన్సిలర్ల అత్యవసర సమావేశం స్థానిక శేషగిరి భవన్, సిపిఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ దేశ స్వతంత్రానికంటే ముందే భారత గడ్డపై ఆవిర్భవించిన సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బ్రిటీష్ బానిస సంకెళ్ల నుండి దేశాన్ని విముక్తి చేసేందుకు సిపిఐ రాజీలేని పోరాటం చేసిందని, ఈ మహా సంగ్రామంలో ఎందరో కమ్యూనిస్టు యువకిశోరాలు రక్త తర్పణం చేశారని చెప్పారు. భూమి కోసం భుక్తి కోసం నిరంకుశ నిజాంను గద్దెదింపేందుకు జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నరవేల మంది ప్రాణ త్యాగాలు చేశారని, వేలాది గ్రామాలు విముక్తి పొందగా, పది వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర సిపిఐకు ఉందని, అదే విధంగా తెలంగాణ మలిదశ పోరాటంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందన్నారు. నాటి నుండి నేటి వరకు అదే పోరాట పటిమతో సిపిఐ వందేళ్లుగా ముందుకు సాగుతోందని, రానున్న శత వసంతం కూడా ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఉత్తేజ పూరితంగా ముందడుగు వేద్దామన్నారు. దేశంలో అధికారాన్ని అనుభవిస్తున్న బిజేపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి కషాయికరణ వైపు వేగంగా అడుగులేస్తోందని, హిందుత్వ ఎజెండాతోముందుకు సాగుతూ మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుకుంటోందన్నారు. మోడి సర్కార్ నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు కట్టబెడుతూ దేశ సంపదను కారు చౌకగా అదానీ, అంబానీ లాంటి కార్పోరేట్ దారుల చేతుల్లో పెడుతూ దేశాన్ని పేదరికం వైపుకు పరుగులు తీయిస్తోందన్నారు. సింగరేణిని ప్రైవేటీ కరణ చేసేందుకు చూస్తోందని, బొగ్గు బ్లాకులను ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టి దశాబ్దాల చరిత్ర గల సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు చూస్తోందని మండిపడ్డారు. దేశంలోని సబ్బండ వర్గాల ప్రజానికాన్ని కట్టుబానిసలుగా మార్చేందుకు చూస్తున్న బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, ఇందు కోసం కమ్యూనిస్టులు ఐఖ్యత, వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐఖ్యత అనివార్యమని చెప్పారు. ఈనెల 18న ఉద్యమాల పురిటిగట్ట ఖమ్మం కేంద్రంగా సిపిఐ శత వంసత ఉత్సవాల ముగింపు సభ ఐదు లక్షల మందితో వైభవంగా జరగనుందని, 40 దేశాల నుండి కమ్యూనిస్టు ప్రతినిధులు తరలి వస్తున్నారని చెప్పారు. కమ్యూనిస్టులకు పస తగ్గిందంటూ నోళ్లు పారేసుకుంటున్న వారికి కనీవినీ ఎరుగని రీతిలో జరిగే ఈ శత వసంత సభ కనువిప్పు కానుందని, ఈ సభను విజయవంతం చేసేందుకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. త్వరలో కార్పోరేషన్ ఎన్నికలు జరగనున్నాయని, నూతనంగా ఏర్పాటైన కొత్తగూడెం కార్పోరేషన్కు జరిగే ఎన్నికల్లో సిపిఐ విజయం సాధించేందుకు ఆయా డివిజన్ల కార్యదర్శులు, మాజీ కౌన్సిలర్లు ఇప్పటి నుండే కృషి చేయాలని, ప్రజలతో మమేకమై చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని, గెలుపై లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో స్థానిక పరిస్థితులు, స్థితిగతుల = దృష్ట్యా కలిసివచ్చే వారితో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జిల్లా కార్యవర్గసభ్యులు కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గెద్దాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణా చారి, బండి నర్సింహా, గుమ్మడెల్లి దుర్గ, పల్లపోతు సాయి కుమార్, పైడిపెల్లి లక్ష్మీ, కైసర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై సమరశంఖం.

- జనవరి 18న ఖమ్మం గడ్డపై ఎర్రదండు కవాతు.
- సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.





భద్రాద్రి కొత్తగూడెం / లక్ష్మీదేవిపల్లి / జనవరి 14 / అక్షరం న్యూస్ – : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకుంటున్న చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, ఈ నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబిర్ భాషా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని హేమచంద్రాపురం, కోరుకొండ, తెలగారమవరం, శ్రీనగర్ కాలనీ, అశోక్ నగర్ కాలనీ, గడ్డిగుట్ట, శేషగిరినగర్, లోతువాగు, లక్ష్మీదేవిపల్లి, అనిశెట్టిపల్లి, పట్టణపరిధిలోని రామవరం, బూడిదగడ్డ, బర్మా క్యాంపు తదితర గ్రామాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించి సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శతాబ్ద కాలంగా ఎర్రజెండా పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తోందని, భూ పోరాటాల నుండి హక్కుల సాధన వరకు సిపిఐ అగ్రభాగాన నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఖమ్మం సభ ఒక దిక్సూచిలా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కార్మికులు, కర్షకులు, మేధావులు ఈ సభకు భారీ ఎత్తున తరలిరావాలని, ప్రజాస్వామ్య రక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. సమావేశాల్లో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గెడ్డాడు నగేష్, పల్లపోతు సాయి, లగడపాటి రమేష్, లక్ష్మారెడ్డి, వైకాని కృష్ణ, రాజు, జర్పుల మురళి, సాదిక్ పాషా, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు

### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక

### కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు





ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మైషోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.



## మరోమారు రాజ్యసభకు నో

### దిగ్విజయ్‌కు పార్టీ పరోక్ష సూచన



భోపాల్,జనవరి14 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మూడోసారి రాజ్యసభకు పోటీ చేయడం లేదని చెప్పారు. ఏప్రిల్ 2026లో ఆయన పదవీకాలం ముగియనున్నది. అయితే మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ శాఖ అధ్యక్షుడు ప్రదీప్ అహిర్‌వార్ నుంచి అభ్యర్థన రావడం వల్ల దిగ్విజయ్ తన రాజ్యసభ సీటును త్యాగం చేయబోతున్నట్లు తెలుస్తున్నది.షెడ్యూల్ కులాలకు చెందిన నేతను ఎగువ సభకు పంపాలని భావిస్తున్నట్లు ప్రదీప్ తెలిపారు. జనవరి 13వ తేదీన ప్రదీన్ ఓ లేఖ రాశారు. సామాజిక న్యాయం కోసం మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు కాంగ్రెస్ సీటుపై ఓ దళితుడిని పంపాలని భావిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లో ఎస్సీలు 17 శాతం ఉన్నట్లు తెలిపారు. రాజ్యసభను వదిలేది నా చేతుల్లో లేదని, కానీ తన రాజ్యసభ సీటును ఖాళీ చేస్తున్నానని దిగ్విజయ్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 2014 నుంచి ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మధ్యప్రదేశ్ సీఎంగా యాన రెండు సార్లు బాధ్యతలు నిర్వర్తించారు. 1993 నుంచి 2003 వరకు ఆయన సీఎంగా చేశారు. 2003లో ఓడి పోయిన తర్వాత రాజకీయాలకు దిగ్విజయ్ స్వస్తి పలికారు. పదేళ్ల తర్వాత ఆయన రాజ్యసభలోకి ఎంట్రీ ఇచ్చారు.

## అమెరికాలో చేరేది లేదు

### గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్



కోపెన్‌హాగెన్,జనవరి14 అమెరికాలో స్వాధీనంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బెదిరింపులపై గ్రీన్‌ల్యాండ్ స్పందించింది. తాము అమెరికాలో చేరబోమని, డెన్మార్క్ యూనియన్‌లోనే ఉంటామని గ్రీన్‌ల్యాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ పేర్కొన్నారు. పరిస్థితి చాలా తీవ్రంగా ఉందని, తమ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు అమెరికా బెదిరింపులకు దిగుతోందని మండిపడ్డారు. అమెరికానా, డెన్మార్కా ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే ఎంపిక చేసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి గ్రీన్‌ల్యాండ్ డెన్మార్క్‌లో భాగమని జెన్స్ ఫ్రెడరిక్ పేర్కొన్నారు. కోపెన్‌హాగన్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డానిష్ ప్రధాని మెట్ ఫ్రెడరిక్‌సన్ కూడా ఈ సమావేశంలో పాల్గన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్క్ రూబియోలతో డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ విదేశాంగ మంత్రులు బుధవారం జరగనున్న ఉన్నత స్థాయి చర్చలకు ముందు ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. గ్రీన్‌ల్యాండ్‌పై బెదిరింపులను తగ్గించడం, దెబ్బతిన్న సంబంధాలను పునరుద్ధరించడం ఈ చర్చల లక్ష్యమని పేర్కొన్నారు. ట్రంప్ బెదిరింపులు ,ఆర్థిక ఒత్తిడి లేదా సైన్యాన్ని ప్రయోగించడం ద్వారా గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్న సంగతి తెలిసిందే. జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్ వ్యాఖ్యలపై ట్రంప్ మరింత బెదిరింపులకు దిగారు. తరువాత వారికి పెద్ద సమస్యను సృష్టించగలదని హెచ్చరించారు. అది వాళ్ల సమస్యఅని అన్నారు. వారి సమస్యతో తాను విభేదిస్తున్నానని అన్నారు.

## సంగారెడ్డి జిల్లాలో దారుణం

- ఉరితాళ్లుగా చైనా మాంజా
- బైకర్ మెడకు తగిలి కోసుకున్న మెడ
- తీవ్రగాయంతో మృతి చెందిన వ్యక్తి

సంగారెడ్డి,జనవరి14 సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ కి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం అతను బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వెళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !

హైదరాబాద్,జనవరి 12 అక్షరం న్యూస్ -:

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు. అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు..




గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్పృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈమూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్నపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు, గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

# పడిపోయిన టమోటా ధరలు

### మదనపల్లె మార్కెట్‌లో కిలో 25కే విక్రయం



మదనపల్లె,జనవరి14( అక్షరం న్యూస్ -::మదనప్లలెలో కిలో టమోటా రూ.25కు పడిపోయాయి. మంగళ వారం మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌కు 90 మెట్రిక్ టన్నుల టమోటా మాత్రమే వచ్చాయి. వాటిలో పది కిలోల మొదటి రకం టమోటాలు రూ.250, రెండో రకం రూ.230, మూడో రకం రూ.200లతో వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేశారని మార్కెట్ సెక్రటరీ జగదీష్ తెలిపారు. పదిరోజుల క్రితం కిలో టమోట రూ.50 పలుకగా, వారం రోజులుగా రేట్లు రోజు రోజుకు తగ్గు ముఖం పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధరలు పతనం కావడంతో కనీసం పంటలు వేసేందుకు ఖర్చు చేసిన పెట్టుబడి కూడా రావడం లేదని, ధరలు ఇలాగే కొనసాగితే వ్యవసాయం చేయకుండా మానేయడమే మేలని రైతులు అంటున్నారు. మార్కెట్ యార్డులో ధరలు పతనం కాగా బహిరంగ మార్కెట్‌లో మాత్రం టమోటా ధరలు అకాశాన్నంటు తుండడంతో వినియోగదారులు బేంబేలెత్తుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో మొదటి రకం కిలో టమోటా రూ.50 పలుకుతుండడం గమనార్హం. మరికొన్ని చోట్ల ఈ ధర మరింత ఎక్కువగా తీసుకుంటున్నారు. ఈ ధరలవల్ల పంట పండించే రైతు తీవ్రంగా నష్టపోతుండగా వ్యాపారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు బాట ధర కల్పించేలా చర్యలు తీసుకోవాల్సి కోరుతున్నారు.

## కర్నాకటలోనూ చైనా మంజా పంజా

### బైక్‌పై వెళుతుండగా చుట్టుకున్న మంజా

### తీవ్ర రక్త స్రావతంతో అక్కడిక్కడే మృతి

బెంగళూరు,జనవరి14: చైనా మాంజా యమ పాశంగా మారి దేశవ్యాప్తంగా అనేక మందిని బలి తీసుకుంటోంది. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ బైకర్ ఈ మాంజా కారణంగా దుర్మరణం చెందారు. బీదర్ జిల్లా తలమడగి వంతెన సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడిని సంజు కుమార్ హాళసమణిగా గుర్తించారు. హాళసమణి బైక్ డ్రైవ్ చేసుకుంటూ వెళుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ఆయన మెడకు మాంజా చుట్టుకోవడంతో కోసుకుపోయి గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావమైంది. ఆయన తన కూతురికి ఫోన్ చేసి సమాచారం అందించే ప్రయత్నంలో ఉండగానే కుప్పకూలిపోయారు. చుట్టుపక్కల వారు గాయాలకు కర్చీఫ్‌లను అడ్డుపెట్టి రక్తస్రావాన్ని ఆపే ప్రయత్నం చేశారు. మరికొందరు అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే, బాధితుడిని ఆసుపత్రికి తరలించే క్రమంలోనే కన్నుమూశారు. హాళసమణి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు. అంబులెన్స్ సకాలంలో వచ్చి

ఉంటే ఆయన ప్రాణాలతోనే ఉండి ఉండేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ జాప్యమే ఆయన ప్రాణాలను తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన ప్రాంతంలో మృతుడి బంధువులు, స్థానికులు ధర్నాకు దిగారు. ఎమ్జెర్గ÷న్సీ సర్వీసులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైనా మాంజాపై నిషేధాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఇక ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దర్యాప్తు ప్రారంభించామని పోలీసులు తెలిపారు. మకర సంక్రాంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా గాలిపటాలను ఎగురవేయడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. అయితే, గాలిపటాల కోసం సాధారణ మాంజాలకు బదులుగా కొందరు చైనా మాంజాలను వినియోగించడంతో ప్రమాదాలు ఎదురవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, వైర్ల నుంచి వేళ్లాడే మాంజాలు వాహనదారులకు చుట్టుకుని ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా టూవీలర్స్‌పై ప్రయాణించే వారికి ఇవి యమ పాశాలుగా మారుతున్నాయి.

## అసలైన పండగలా మా సినిమా

**అనగనగా ఒకరాజుపై నవీన్ పోలిశెట్టి**



'సంక్రాంతి' పండుగలోని ఎనర్జీ అంతా 'అనగనగా ఒక రాజు' సినిమాలో ఉంటుంది. ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించే సినిమా ఇది. ఫ్యామిలీ అంతా హాయిగా కలిసి చూసే పర్‌ఫెక్ట్ పండుగ సినిమా అనమాట. బుకింగ్స్ చాలా బావున్నాయి. మిమ్మల్ని తప్పకుండా అలరించే సినిమా అవుతుంది.' అని హీరో నవీన్ పొలిశెట్టి చెప్పారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అనగనగా ఒక రాజు'. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. ఈ నెల 14న సంక్రాంతి కానుకగా సినిమా విడుదల అయ్యింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన సినిమా ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడారు. తామంతా ఇష్టంతో కష్టపడి చేసిన సినిమా ఇదని, సినిమా చూస్తున్నంతసేపూ నవ్వుతూనే ఉంటారనీ, మీ స్పందన కోసం ఎదురుచూస్తున్నామని కథానాయిక మీనాక్షి చౌదరి అన్నారు. బాధలన్నింటినీ మరపించి, రెండున్నర గంటలపాటు హాయిగా నవ్వించే పర్‌ఫెక్ట్ సంక్రాంతి చిత్రమిదని డైరెక్టర్ మారి నమ్మకంగా చెప్పారు. 'ఇదో గోదావరి నేపథ్యంతో కూడిన అందమైన కథ. నవీన్ శైలిలో సరదాగా ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో, చివర్లో అంత ఎమోషన్‌కి గురిచేస్తుంది. ఈ గ్రామీణ చిత్రంలో చిన్న పొలిటికల్ సెటైర్ కూడా ఉంటుంది. అన్ని అంశాలతో కూడిన అసలైన పండుగ సినిమా ఇది.' అని నిర్మాత సూర్యదేవర నాగవంశీ పేర్కొన్నారు. ఇంకా బాలనటుడు రేవంత్ కూడా మాట్లాడారు.

## నేనెందుకు క్షమాపణలు చెప్పాలి: మైలకా అరోరా



ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది  కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరి కొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు' అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమా నులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.



# ప్రజల పక్షాన నిలిచే అక్షరం..





- **ప్రభుత్వం--ప్రజల మధ్య వారధి అక్షరం దినపత్రిక..**
- **అక్షరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కొత్తగూడెం ఏం ఎల్ ఏ కునంనెని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / , జనవరి 14 / అక్షరం న్యూస్ -:

ప్రతి అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ప్రజల హక్కుల కోసం నిర్భయంగా పోరాడుతున్న దినపత్రిక అక్షరమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఏం ఎల్ ఏ కునంనెని సాంబశివరావు కొనియాడారు. ప్రజల సమస్యలను నిక్కచ్చిగా వెలుగులోకి తెస్తూ, వినూత్న కథనాలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్న అక్షరం దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని ఆయన అన్నారు. నిత్యం వినూత్న కథనాలు ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక వార్తలతో అక్షరం దినపత్రిక తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుందని కూనంనేని సాంబశివరావు అన్నారు.ప్రభుత్వం--ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ ప్రజాపక్షన ప్రజా స్వరాన్ని బలంగా వినిపిస్తున్న అక్షరం పాత్ర అభినందనీయమని ఏం ఎల్ ఏ పేర్కొన్నారు. గత ఎనిమిది సంవత్సరాల నుండి సమాజంలో మార్పుకు దోహదపడే వార్తలతో పాటు విలువైన సమాచారాన్ని అందిస్తూ తెలంగాణ రాష్ట్ర మంతట అన్ని జిల్లాలలో అక్షరం తెలుగు దిన పత్రిక తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని తెలిపారు.ఈ సందర్భంగా అక్షరం దినపత్రిక రూపొందించిన 2026 ఆంగ్ల క్యాలెండర్‌ను కొత్తగూడెం ఏం ఎల్ ఏ కునంనెని సాంబశివరావు సిపిఐ కార్యాలయం శేషగిరిభవన్లో ఆవిష్కరించారు. ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అక్షరం ప్రయాణం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అక్షరం దినపత్రిక ఎడిటర్ మరియు ఛైర్మెన్ షేక్ యాకుబ్ పాషా తో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా , సిపిఐ పార్టీ కార్యాలయ ఇంచార్జ్ సుధాకర్, భద్రాద్రి జిల్లా విలేకరులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్‌కోట్ వన్డేలో భారత్‌పై న్యూజిలాండ్ అలవోక విజయం

జనవరి 14: రాజ్‌కోట్‌లో భారత్ జం న్యూజిలాండ్ జట్ల మధ్య ఇవాళ జరిగిన 2వ వన్డేలో న్యూజిలాండ్ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 284 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ బ్యాటర్లు అలవోకగా చేధించారు. కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి న్యూజిలాండ్ జట్టు 286 పరుగులు సాధించి.. మూడు మ్యాచ్‌ల వన్డే సీరిస్‌ను 1-1తో సమం చేసింది. ఈ సిరిస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. ఆ మ్యాచ్ లో గెలిచిన జట్టుకు సీరిస్ వశం కానుంది. ఆదివారం (జనవరి 18న) మూడో వన్డే ఇరు జట్ల మధ్య ఇండోర్ స్టేడియంలో జరుగనుంది.

285 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ మొదట్లో కష్టాలు ఎదుర్కొంది. కేవలం 22 పరుగులకే తన మొదటి వికెట్ కోల్పోయింది. స్కోరు 46 పరుగుల వద్ద రెండో వికెట్ చేజార్చుకుంది. తర్వాత న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ డారిల్ మిచెల్(131), విల్ యంగ్ 98 బంతుల్లో 87 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

భారత ఇన్నింగ్స్:

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 284/7 స్కోరు సాధించింది. ఓపెనర్లు, మిడిల్ ఆర్డర్ స్టార్టర్లు విఫలమైనా, కెఎల్ రాహుల్ (112లి నాటౌట్, 92 బంతుల్లో) అద్భుత సెంచరీతో జట్టును బాగా ఆదుకున్నాడు. ఇది అతని ాణ×ల్లో 8వ సెంచరీ. శుభ్‌మన్ గిల్ అర్ధసెంచరీ (56) స్కోరు చేశాడు. మిడిల్ ఓవర్లలో న్యూజిలాండ్ బౌలర్లు భారత్‌ను కట్టడి చేశారు కానీ రాహుల్ ఫినిషింగ్‌తో స్కోరు 284 కి చేరింది.

కెఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 92 బంతుల్లో 112 నాటౌట్‌గా నిలిచాడు (11 ఫోర్లు, 1 సిక్స్). రాహుల్ 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాదు, ఒక అరుదైన రికార్డుకూడా నెలకొల్పాడు. నంబర్ 5 ఆర్డర్లో బ్యాటింగ్‌కు వచ్చి, వికెట్‌కీపర్‌గా న్యూజిలాండ్ పై సెంచరీ చేసిన మొదటి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు.

# సరికొత్త రికార్డ్ సృష్టించిన హర్మన్‌ప్రీత్

మహిళల ప్రీమియర్ లీగ్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ సరికొత్త రికార్డ్ సృష్టించింది. తాజాగా గుజరాత్ జెయింట్స్?తో జరిగిన మ్యాచ్?లో 193 పరుగుల భారీ ఛేదనలో అదిరే ఇన్నింగ్స్?తో హర్మన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?' అవార్డు దక్కించుకుంది. 43 బంతుల్లోనే 71 పరుగులు చేసి జట్టును గెలిపించింది. ఈ క్రమంలోనే డబ్ల్యూపీఎల్?లో హర్మన్ అరుదైన రికార్డు తన పేరిట లిఖించుకుంది. ఆ రికార్డు ఏంటంటే? హర్మన్?ప్రీత్ ఈ ఎడిషన్?లో సూపర్ ఫామ్?లో దూసుకుపోతోంది. దీంతో మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఇప్పటికే అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్?గా నిలిచిన హర్మన్, తాజాగా మరో ఘనత సాధించింది. గుజరాత్?తో మ్యాచ్?లో సూపర్ ఇన్నింగ్స్?తో ఆమె డబ్ల్యూపీఎల్?లో 1000 పరుగులు మైలురాయి అందుకుంది. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ మైలురాయి అందుకుంది. దీంతో ఈ టోర్నీ హిస్టరీలో ఈ ఘనత సాధించిన భారత తొలి క్రికెటర్?గా హర్మన్ రికార్డులకెక్కింది.ఇక తాజా మ్యాచ్?లో హర్మన్ 71 పరుగులతో రాణించింది. ఈ క్రమంలోనే ఆమె మెగ్ లానింగ్, ఎల్లిస్ పెర్రీలను అధిగమించింది. ఓవరాల్?గా డబ్ల్యూరీపీఎల్?లో అత్యధిక పరుగులు బాదిన రెండో



క్రికెటర్?గా హర్మన్ కొనసాగుతోంది. ఆమె ఇప్పటిదాకా 30 మ్యాచ్?ల్లో 46.18 సగటుతో 1016 పరుగులు చేసింది. ఇందులో 10 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్?గా ఉంది. ముంబయి జట్టుకే చెందిన నాట్? సీవర్?బ్రంట్ 1101 పరుగులతో ఈ లిస్ట్?లో టాప్?లో ఉంది.కాగా, ఈ సీజన్?లో అత్యధిక పరుగుల నమోదు చేసిన బ్యాటర్?గానూ హర్మన్ టాప్?లో కొనసాగుతోంది. ఇప్పటిదాకా మూడు మ్యాచ్?ల్లో ఆమె 165.00 యావరేజ్?తో 165 పరుగులు చేసింది. ఆర్సీబీతో ఆడిన తొలి మ్యాచ్?లో 20 పరుగులకే వెనుదిరిగిన ఆమె, తర్వాత వరుసగా 74 పరుగులు (దిల్లీ క్యాపిటల్స్), 71 పరుగులు (గుజరాత్?) రెండు భారీ హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. ఈ లిస్ట్?లో తర్వాత స్థానాల్లో సోఫీ డివైన్ (141), అష్లీ గార్డ్?నర్ (134) ఉన్నారు. ఇప్పటిదాకా ప్రస్తుత ఎడిషన్?లో ఆరు మ్యాచ్?లు ముగిశాయి.ఇక మ్యాచ్?విషయానికొస్తే, గుజరాత్?పై ముంబయి 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 193 భారీ ఛేదనలో హర్మన్?తోపాటు అమన్?జోత్ కౌర్ (40 పరుగులు, 26 బంతుల్లో), నికోల కెరీ (38 పరుగులు, 23 బంతుల్లో) రాణించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 192-5 భారీ స్కోర్ చేసింది. బెత్ మూనీ (33), కనికా అహుజా (35), జార్జ్ వేర్?హామ్ (43), భార్తి ఫుల్మాలి (36) ఆకట్టుకున్నారు.

## శతకొట్టిన కేఎల్ రాహుల్..

రోకో జోడీ ఫెయిల్ అయినచోట కేఎల్ రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ ఆడాడు. సెంచరీతో భారత జట్టును ఆదుకున్నాడు. మరో ఎండ్ లో వికెట్లు పడుతున్నా చివరి వరకూ నిలబడి అజేయ శతకంతో భారత ఇన్నింగ్స్ నడిపించాడు. కేఎల్ రాహుల్ 92 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 112 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ రాహుల్ సెంచరీతో 284 పరుగులు చేసింది.మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ మ్యాచ్‌లో త్వరగా ఔటయ్యారు. కానీ మిడిలార్డర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ సెంచరీ సాధించి ఇండియాను కష్టాల నుండి గట్టెక్కించాడు. రాహుల్ కెరీర్ లో ఇది 8వ వన్డే సెంచరీ. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో న్యూజిలాండ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లో అర్ధ సెంచరీ సాధించాడు.భారత జట్టుకు మొదట బ్యాటింగ్ చేయగా.. తొలి వికెట్ కు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ 70 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609